


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 18-08-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 295 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వరదల పట్ల
# అప్రమత్తంగా ఉండండి

### ముంపు బాధితులను ఆదుకోవడంతో ఉదారంగా ఉండాలి

### ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

### కోవిడ్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి

### గోదావరి వరదలపై సీఎం జగన్ సమీక్ష




అమరావతి : ముంపు బాధితులను ఆదుకోవడంతో ఉదారంగా వ్యవహరించాలని, ఖర్చుకు వెనకాడవద్దని కలెక్టర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. కోవిడ్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణా బృందాలను అవసరమైన చోట్ల పెట్టుకోవాలన్నారు. గోదావరి వరదల కారణంగా తలెత్తిన పరిస్థితులను సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు. తీసుకోవాల్సిన చర్యలపై వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మురళీధర్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజుతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గోదావరి వరద, దీని వల్ల తలెత్తిన పరిస్థితులపై అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. దాదాపు 5 బ్రిడ్జిలు మునిగిపోయాయని, 13 మండలాల్లో వరద ప్రభావం ఉందని, 161 గ్రామాలలో ముంపు పరిస్థితి ఉందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. అలాగే దిగువన అమలాపురంలో మరో 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయని చెప్పారు. 20 లక్షల క్యూసెక్కుల వరకూ వరద వస్తుందనే అంచనాతో అన్ని రకాల చర్యలు తీసుకున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 63 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కోవిడ్‌ను కూడా దృషిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సహాయ శిబిరాల్లో మాస్కులు, శానిటైజర్లు అందుబాటులో ఉంచుతున్నామని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

అవసరమైన వారందరికీ కోవిడ్ టెస్టులు చేస్తున్నామని, మంచి ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు ఇబ్బందులు వస్తున్నందువల్ల వీలైనన్ని శాటిలైట్ ఫోన్లు అందుబాటులో ఉంచామన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు ఇప్పటికే వచ్చాయని, అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామన్నారు. నిత్యావసర సరుకులు, వస్తువులు తరలించడానికి, ఇతరత్రా అవసరాల కోసం 14 లాంచీలు సిద్ధం చేశామని, మరో 86 బోట్లు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరదల వల్ల ఇప్పటివరకూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదన్నారు. వరద తగ్గిన తర్వాత పంట నష్టంపై అంచనా వేస్తామన్నారు. సహాయ శిబిరాల్లో

తరువాయి 2లో..

## పోటెత్తిన వరద...




అమరావతి : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాల్లోకి వరద నీటి ప్రవాహం ప్రమాదక రస్థాయిలో కొనసాగుతోంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి.


గడిచిన 24 గంటల్లోనే శ్రీశైలం జలాశయంలోకి 8 టీ ఎంసీల నీరు వచ్చి చేరింది. మరోవైపు, భద్రాచలం వద్ద గోదావరి మహోధృతి కొనసాగుతోంది. రికార్డు స్థాయిలో మరోసారి 60 అడుగులు నీటిమట్టం దాటడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. మరోవైపు, ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని వందలాది గ్రామాలు వరదనీటిలో చిక్కుకున్నాయి.

**భద్రాద్రి ఏజెన్సీ అతలాకుతలం!**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 63 అడుగులకు చేరుతుందని సీడబ్ల్యూసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో ప్రస్తుతం 61 అడుగుల వద్ద నీటి మట్టం కొనసాగుతోంది. మూడో ప్రమాద హెచ్చరిక జారీతో భద్రాద్రి ఏజెన్సీ అతలాకుతలమవుతోంది. భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో లోతట్టు ప్రాంతాలకు ముంపు తీవ్రత అధికమైంది. ముంపు మండలాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. గోదావరి వరదతో వేల ఎకరాల్లో పంటలకు అపార నష్టం జరిగింది. ఖమ్మం నుంచి భద్రాచలం రాకపోకలను అధికారులు అదుపు చేస్తున్నారు. భద్రాచలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులను ఆర్టీసీ రద్దు చేసింది. భద్రాచలం నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మరోవైపు, భద్రాచలంలో వరద పరిస్థితిని కలెక్టర్ ఎంవీ రెడ్డి పరిశీలించారు. గోదావరి లోతట్టు ప్రాంతమైన సుభాష్‌నగర్ కాలనీని

తరువాయి 2లో..

## రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన కాగ్ ముర్ము




న్యూఢిల్లీ : కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గిరీష్ చంద్ర ముర్ము సోమవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు.

కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌కు తొలి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న ఆయన ఈ నెల 8న ఆ పదవికి రాజీనామా చేసి కాగ్ బాధ్యతలు చేపట్టారు.

ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్రపతి భవన్‌ను సందర్శించి రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గిరీష్ చంద్ర ముర్ము దేశానికి 14వ కాగ్‌గా నియమితులయ్యారు.

## వరద బాధితుల కోసం చర్యలు చేపట్టాలి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి : గోదావరి వరద ఉధృతి ప్రమాదకర స్థాయిలో ఉంటుందని కేంద్ర జల సంఘం హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం సన్నద్ధతో ఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ధవళేశ్వరం దగ్గర రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేటప్పటికే గోదావరి జిల్లాలలోని లంక భూముల, కొన్ని గ్రామాలు నీట మునిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఉభయ గోదావరి జిల్లాల రైతాంగం ఆందోళనల ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. మరోవైపు

తరువాయి 2లో..


## 3 లక్షలకు చేరువలో కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో రాష్ట్రంలో కేసుల సంఖ్య 3 లక్షలకు చేరువైంది. గత 24 గంటల్లో (9am-9am) రాష్ట్రవ్యాప్తంగా 6,780 కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య 2,96,609కి చేరింది. గత 24 గంటల్లో 44,578 నమూనాలను పరీక్షించారు. ఇప్పటి వరకు మొత్తంగా 29.05లక్షల మందికి కరోనా పరీక్షలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 84,777 యాక్టివ్ కేసులు ఉన్నట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకు 2,09,100 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జి అవ్వగా.. కొవిడ్‌తో తాజాగా 82 మంది మృతి చెందారు. మొత్తంగా 2,732 మంది మరణించారు.

ప్రకాశం జిల్లాలో పదమూడు మందిబీ తూర్పు గోదావరి జిల్లాలో పది మందిబీ చిత్తూరు జిల్లాలో ఎనిమిది మందిబీ గుంటూరు, కడప జిల్లాల్లో ఏడుగురుబీ శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆరుగురుబీ అనంతపురం, కర్నూలు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ఐదుగురుబీ కృష్ణా జిల్లాలో ముగ్గురుబీ నెల్లూరు జిల్లాలో ఇద్దరు చొప్పున మృతి చెందారు.




## నీట్, జేఈఈ పరీక్షల వాయిదా
# పిటిషన్‌ను కొట్టివేత



హైదరాబాద్: నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలను రద్దు చేయాలని వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. కరోనా వైరస్ నేపథ్యంలో ఆ ప్రవేశ పరీక్షలను నిర్వహించరాదు అని 11 రాష్ట్రాలకు చెందిన 11 మంది విద్యార్థులు సుప్రీంలో పిటిషన్ వేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సుప్రీం చెప్పింది. జస్టిస్ అరుణ్ మిశ్రా, బీఆర్ గవాయి, కృష్ణమురారీలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కోవిడ్ మరో ఏడాది కొనసాగే అవకాశాలు ఉన్నాయి, మరి మీరు మరో సంవత్సరం ఇలాగే ఎదురుచూస్తారా అని జస్టిస్ అరుణ్ మిశ్రా .. పిటిషన్ వేసిన విద్యార్థుల్ని ప్రశ్నించారు. విద్యార్థుల పిటిషన్ తరపు న్యాయవాది అలోక్ శ్రీవాత్సవ్ వాదించారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పరీక్షల తరహాలోనే నీట్, జేఈఈలను కూడా వాయిదా వేయాలని కోరారు. తామేమీ నిరవధిక వాయిదా కోరడం లేదన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. పరీక్షల నిర్వహణ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. పిటిషన్‌ను తిరస్కరించిన కోర్టు.. దీర్ఘకాలం పాటు విద్యార్థుల కెరీర్‌ను ఆందోళనకు గురిచేయలేమని పేర్కొన్నది. వాస్తవానికి సెప్టెంబర్‌లో నీట్, జేఈఈ పరీక్షలు జరగాల్సి ఉంది.

## ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం
# ప్రభుత్వానికి లేదు

### న్యాయ వ్యవస్థపై నిఘా పెట్టాల్సిన అవసరం అంతకన్న లేదు

### ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతున్న బాబు

### పచ్చ మీడియాను అడ్డుపెట్టుకొని చంద్రబాబు డ్రామాలు

### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు

అమరావతి : ప్రతిపక్ష నేత చంద్రబాబు అనవసరంగా ఉలిక్కిపడుతున్నారని, సంఘ విద్రోహశక్తులతో ఏవైనా కార్యాకలాపాలు మొదలు పెట్టారా? అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఏదోవిధంగా అహింసను పెంపొందింపజేసి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని నేరానికి పాల్పడాలని రాజనేరానికి ప్రయత్నం చేస్తున్నారా అని నిలదీశారు. గతంలో చేసిన నేరాలు బయటపడుతున్నాయా అని ప్రశ్నించారు. అధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లడం సరికాదన్నారు. ఎవరి ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం మా



ప్రభుత్వానికి లేదన్నారు. సోమవారం తాడేపల్లి లోని వైయస్ ఆర్

తరువాయి 2లో..

# ఇంటిలోనే వినాయక పూజలు

శ్రీకాకుళం : వినాయక చవితి పూజలు ఇంటిలోనే నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

కరోనా వ్యాప్తి దృష్ట్యా వీధుల్లో వినాయక సంబరాలు ఏర్పాటు చేయరాదని ఆయన స్పష్టం చేసారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన జారీ చేస్తూ వీధుల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన పేర్కొన్నారు.

ఇంటిలోనే పూజలు నిర్వహించుకోవాలని ఆయన స్పష్టం చేసారు. వీధుల్లో సంబరాలు చేసే వారిపై చర్యలు చేపడతామని అన్నారు. కరోనా వైరస్ వ్యాప్తికి కాగలరని ఎపిడమిక్ చట్టం క్రింద చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

దీనిని ప్రజలు గమనించి సాంప్రదాయ బద్ధంగా కుటుంబయావత్తు ఇంటిలోనే ప్రశాంతంగా పూజలు నిర్వహించుకుని భగవంతుని ఆశిస్సులు పొందాలని చెప్పారు. వైరస్ వ్యాప్తి నివారణకు కృషి చేసిన వారు సమాజ సేవకులు కాగలని ఆయన పేర్కొన్నారు.

# సంక్షేమ, ఆసరా జేసీగా శ్రీరాములు నాయుడు



శ్రీకాకుళం : జిల్లా సంక్షేమ, ఆసరా జాయింట్ కలెక్టర్ గా ఆర్.శ్రీరాములు నాయుడు సోమ వారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఏపి మార్క్ ఫెడ్ ఎన్ఫోర్స్ మెంటు అధికారిగా పనిచేస్తున్న శ్రీరాములు నాయుడును ప్రభుత్వం సంక్షేమ,ఆసరా జాయింట్ కలెక్టర్ గా నియమించిన సంగతి తెలిసిందే.

శ్రీరాములు నాయుడు గతంలో శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమీషనర్ గా పనిచేసారు. జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీరాములు నాయుడు జిల్లా కలెక్టర్ జె నివాస్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ కార్యక్రమాలు చక్కగా అమలు కావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పేద ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఊరటను ఇస్తున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు.

# ఇకపై గ్రామ పంచాయతీ ఆడిట్ ఆన్‌లైన్ విధానంలో

శ్రీకాకుళం : గ్రామ పంచాయతీలు ఆడిట్ ఆన్ లైన్ లో నిర్వహించనున్నట్లు జిల్లా ఆడిట్ అధికారి కె.రాజు తెలిపారు. గ్రామ పంచాయితీల నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూపొందించిన 'ఆడిట్ ఆన్‌లైన్' వెబ్ పోర్టల్ (http://audit online.gov.in) ను ఈ నెల 15వ తేదీన జిల్లా పంచాయితీ అధికారి వి.రవికుమార్ సమక్షంలో ప్రారంభించామని చెప్పారు. ఆన్ లైన విధానంపై జిల్లా ఆడిట్ అధికారి రాజు సోమ వారం వివరాలు అందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీల్లో 20 శాతం గ్రామ పంచాయితీల ఆడిట్ ను ఈ ఏడాది ఆన్ లైన్ విధానం లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

పైలట్ ప్రాజెక్టును ప్రారంభించి శ్రీకాకుళం జిల్లాలో 222 గ్రామ పంచాయితీలలో ఈ ఏడాది ఆన్ లైన్ విధానం అమలు చేసేందుకు, ఆడిట్ నివేదికను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేందుకు అవసరమైన శిక్షణను ఇప్పటికే ఆడిటర్స్ కి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

జిల్లా పంచాయితీ అధికారి నోటిపై చేసిన పంచాయితీ కార్యదర్శులకు తగు సూచనలను ఇచ్చారని చెప్పారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆన్ లైన్ ఆడిట్ విధానం అనుసరణీయమని అన్నారు. అన్ లైన్ పైలట్ ప్రోజెక్ట్ పంచాయితీ రాజ్, ఆడిట్ శాఖలు సంయుక్త సహకారంతో విజయవంతం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆడిట్ ఆన్ లైన్ ప్రాజెక్టు జిల్లా సమన్వయ అధికారి రామన్న వ్యవహరిస్తారని, సహాయ ఆడిట్ అధికారులు హీరారతన్, ప్రభావతి, పాణి శ్రీనివాస్ భాగస్వామ్యంతో ప్రాజెక్టు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# తహాశీల్ధారు కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం



విశాఖ రూరల్ : ఎస్ రాయవరం మండల తహాశీల్ధారు కార్యాలయం వద్ద రైతు ఆత్మహత్యాయత్నం సంచలనం రేపింది. సోమవారం ఉదయం పెదవుప్పలం గ్రామానికి చెందిన రైతు పోలవరపు రమణ పేరిట వారసత్వంగా దఖలు పడిన 1.13 సెంట్లు మెట్టుభూమి వుంది.పెదవుప్పలం సర్వే నెంబరు 304 లో ఖాతా నెంబరు 174 గా రమణ తండ్రి పోలవరపు కన్నయ్య తండ్రి వుస్తాలు పేరున పాస్ బుక్ వున్నది.2007 లోపోలవరపు కన్నయ్య చనిపోగా వారసుడయిన రమణ పాసుపుస్తకముకు ధరఖాస్తు చేసుకున్నాడు.అయితే రెవెన్యూ రికార్డులలో పేరు మార్పిడి చేసినపుడు 1.13 సెంట్లకు గానూ,0.77 సెంట్లు గా నమోదు చేసియున్నారు. సదరు రైతు రమణ చదువుకోని కారణంగా ఆయన కుమారులు పోలవరపు అప్పారావు,నూకరాజులు గ్రామ వీఆర్వో ఈశ్వరరావు వద్దకు గడచిన ఎనిమిది నెలలుగా తమ వద్దనున్న డాక్యుమెంట్లతో తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపొయింది. మిగిలిన 0.36 సెంట్లు అదే గ్రామానికి చెందిన పోలవరపు అప్పలకొండ అను అసామీకి దఖలు పరచి ఆయన పేరిట లంచం తీసుకొని పాసుపుస్తకం ఇప్పించడంతో వీఆర్వో ఈశ్వరరావుని అడగగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండని దురుసుగ మాట్లాడడంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతు చిన్నకుమారుడు నూకరాజు తమకు న్యాయం జరగదని బావించి డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అక్కడే వున్న స్థానికులు అతని ప్రయత్నాన్ని నిలువరించి ప్రాణాపాయం కాకుండా అడ్డుపడ్డారు. విషయం తెలుసుకున్న తహాశీల్ధారు సత్యన్నారాయణ వెలుపలికి వచ్చి బాధితులతో మాట్లాడి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# అన్ని శాఖల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - వైకాపా టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ శ్రీనివాస్



కోటబొమ్మాళి: మండలంలోని కోటబొమ్మాళి లో అధికారులు మరియు సచివాలయ సిబ్బందితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలు మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో వాటి అమలుతీరు, వంశధార కాలువలకు సరిగ్గా నీరు అందని సమస్యలు, మండలం కు సంబంధించి విద్యుత్ శాఖ పెండింగ్ లో ఉన్న పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దువ్వాడ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సమావేశం లో మండల అధికారులు,, స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ అధికారులు, ఎలక్ట్రికల్, హౌసింగ్ డిపార్ట్మెంట్,ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గంగరాం గ్రామంలో ఇటీవల మరణించిన పేడాడ వెంకటరావు మాతృమూర్తి పేడాడ సరస్వతి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.



### ఎరువులు సకాలంలో అందించాలి

టెక్కలి రూరల్ : మండలంలోని భగవాన్ పురం గ్రామంలో సోయిల్ హెల్త్కార్డు స్కీమ్స్ లో ఎరువులు, మొక్కల పంపిణీ కార్యక్రమం లో భాగంగా పాల్గొన్న టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ మరియు అగ్రికల్చర్ ఏడి బి.వి.తిరుమలరావు,ఏఓ జి.రంగారావు, గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.



### చిన్నారులకు ఆర్థిక సహాయం

టెక్కలి రూరల్ : నౌపడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన పిల్లలను ఎం డి ఓ రాజేష్ , మండల ప్రజా పరిషత్ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది సహాయముతో టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మరియు టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ చేతులు మీదుగా 50000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అన్ని విధాలా ప్రభుత్వం నుండి ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

సౌకర్యాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. మంచి భోజనం అందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సీఎం ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రస్తుతానికి 7 మండలాల్లో 30 గ్రామాల పరిధిలో వరద ప్రభావం ఉందని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు చెప్పారు. పాలు, తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మూడు చోట్ల సిద్ధం చేశామన్నారు. ముంపు గ్రామాల నుంచి వృద్ధులను, గర్భవతులను తరలించామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్లు సిద్ధం చేశామని, పాముకాట్లు ఉంటాయి కాబట్టి.. కావాల్సిన మందులన్నీ అందుబాటులో ఉంచామన్నారు. వరద తగ్గిన తర్వాత పంట నష్టంపై అంచనా వేస్తామన్నారు.

పోలవరం వద్ద గోదావరి గట్టు బలహీనంగా ఉన్న నాలుగు చోట్ల ఇసుక బస్తాలతో పటిష్టం చేశామని, గట్టుకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. నిత్యావసర వస్తువుల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సీఎం ఆదేశించారు. వరద ఉన్నంత కాలం నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నట్టుగా కలెక్టర్లు చెప్పారు. కార్యక్రమంలో సీఎంఓ అధికారులు పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్‌లో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు హాజరయ్యారు.

# పోటెత్తిన వరద.. గోదారమ్మ ఉగ్రరూపం

సందర్శించారు. ఇళ్ల వద్దకు వరదనీరు చేరడంతో పునరావాస కేంద్రానికి వెళ్లాలని ప్రజలకు సూచించారు.

### ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వద్ద గోదావరి నది నీటి ప్రవాహ ఉధృతి కొనసాగుతోంది. ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ అయింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 17.50 అడుగుల నీటి మట్టం ఉండగా.. సముద్రంలోకి 18.93లక్షల క్యూసెక్కులు విడుదల చేశారు. ఉభయగోదావరి జిల్లాలో వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

### నిండుకుండలా శ్రీశైలం జలాశయం

శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి 2,88,608 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఇప్పటికే జలాశయానికి 1,57,913 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరింది. ప్రస్తుతం (మధ్యాహ్నం 3గంటలకు) జలాశయం నీటి మట్టం 872.40 అడుగులుబీ నీటి నిల్వ సామర్థ్యం 151.8195 టీఎంసీలుగా నమోదైనట్టు ఆనకట్ట అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు. మరోవైపు, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేసి 40259 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయానికి టోల్‌ఫ్రీ నంబర్లు

వర్షాల నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ రఘుమారెడ్డి పలు సూచనలు చేశారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే 1912, 100కు ఫోన్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూం నంబర్లు 738020 72104, 73820 72106, 73820 71574కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు భవనాలపై తెగిపడిన తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడితే అధికారులకు తెలపాలని.. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి నీరు చేరితే విద్యుత్ శాఖకు తెలియజేయాలని కోరారు.

# వరద బాధితుల కోసం చర్యలు చేపట్టాలి

ఎగువనఉన్న భద్రాచలంలో ఇప్పటికే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తతో తగిన పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి తగిన వైద్యారోగ్య వసతులు కల్పించాలని పవన్ సూచించారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో వరద బాధితులను తరలించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలనన్నారు. భౌతిక దూరం ఉండేలా లాంచీలు, మర బోట్లను ఎక్కువ సంఖ్యలో సిద్ధం చేసుకోవడంపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. అలాగే పంటలు నష్టపోతున్న రైతులకు భరోసా కల్పించేలా విధంగా ప్రభుత్వం ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని ప్రకటించాలని పవన్ డిమాండ్ చేశారు.

# ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు

కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.

### చంద్రబాబు చౌకబాబు రాజకీయాలు

ఎన్నికల సమయంలో ప్రధాని మోదీని చంద్రబాబు హేళనగా మాట్లాడారు. నీ కన్నా నేను సీనియర్‌ను అని, దేశానికి నీవు ప్రధాని కావడంవల్ల దేశం అదోగతిపాలైందని, లేనిపోని మాటలు మాట్లాడారు. మోదీ నాయకత్వాన్ని గురించి చంద్రబాబు అనరాని మాటలు అన్నారు. అలాంటి చంద్రబాబు మోదీని పొగడ్తలతో ముంచెత్తారు. చంద్రబాబు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు. గతంలో బాబు అధికారంలో ఉన్నప్పుడు సీబీఐ రాష్ట్రానికి రాకూడదని అడ్డుకున్నారు. ఈడీ రావద్దన్నారు. కేంద్ర సంస్థలు అన్ని మోసమన్నారు. అవన్నీ కూడా మోదీ చేతిలో కీలు బొమ్మలన్నారు. ఈ సంస్థలన్నిటిపై ఎప్పుడు చంద్రబాబుకు నమ్మకం కలిగిందో సమాధానం చెప్పాలి.

### ఒక్క ఆధారమైనా చూపించగలరా?..

ఈ ప్రభుత్వంపై చంద్రబాబు అనేక ఆరోపణలు చేశారు. సంస్థలపై టార్గెట్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ చేస్తుందని ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్యంలో మూడో స్తంభంగా ఉన్న జ్యూడిషియల్‌ను, ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాపింగ్ చేస్తుందని మాట్లాడారు. వీటిపై ఒక్క ఆధారమైన చూపించగలరా? ఈ ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు హైదరాబాద్‌లో పది మర్డర్స్ చేశారు. లోకేష్ రేపులు చేశారని దారిన పోయేవారు ఆరోపిస్తే..ఒప్పుకుంటారా? ఆధారాలు లేకుండా ఓ పత్రికలో వార్తలు రాయిస్తారు. మరో టీవీ చానల్‌లో దానిపై మొరిగిస్తారు. అన్యాయం జరిగిపోయిందని మళ్లీ ఆందోళన వ్యక్తం చేస్తారు. ప్రజాస్వామ్యదేశంలో ఎల్లోమీడియాతో తప్పుడు కథనాలు సృష్టించి, దానిపై కోర్టుల్లో పిల్ వేయిస్తారు.

### ఏదో ఒక పిచ్చి పేపరు రాస్తే..

సంఘ విద్రోహ శక్తులు, ఈ రాష్ట్రంలో ఏదైనా అహింసకు పాల్పడే రౌడీల ఫోన్లు ట్యాపింగ్ చేస్తాం. నిషేధిత సంస్థలను ట్యాపింగ్ చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని చూస్తే అలాంటి వారిపై నిఘా పెడతాం. వారి రహస్య కార్యాకలాపాలు చేస్తాం. చట్టవ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా ఊరుకునే పరిస్థితి లేదు. న్యాయ వ్యవస్థపై నిఘా పెట్టాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి అసలే లేదు. ఏదో ఒక పిచ్చి పేపర్‌లో రాయించి బురద జల్లే ప్రయత్నం చేస్తారు. దానిపై రాద్ధాంతం చేయడం సమంజసం కాదు.

### ఆ ధైర్యం చంద్రబాబుకు లేదు..

ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసి మేం ఏం సాధిస్తాం. 23 సీట్లు ఉన్న టీడీపీని టార్గెట్ చేయాల్సిన అవసరం లేదు. రోజు రోజుకు ప్రతిపక్ష పార్టీ దిగజారి పోతోంది. 74వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా అందరూ రాష్ట్రంలోని పార్టీ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేస్తుంటే..చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ రాష్ట్రంలో జెండాలు ఎగురవేసే ధైర్యం లేదు. హైదరాబాద్‌లో మీ ఇల్లు దాటి ఎన్టీఆర్ భవన్‌లో కూడా జెండా ఎగురవేసే ధైర్యం టీడీపీ నేతలకు లేదు. మీ పార్టీ రోజు రోజుకు కుచించుకుపోతున్న రాజకీయ పార్టీ. ఇవాళ ఈ రాష్ట్రంలో సీఎం వైయస్ జగన్ అధికారంలోకివచ్చాక ,ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు అద్భుతంగా ప్రజలకు చేరుతున్నాయి. ప్రజలకు అద్భుతమైన స్పందన వస్తోంది.

ఈ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఇక గెలవలేరు. ఆ ధైర్యం చంద్రబాబుకు లేదు. కుట్రలు చేస్తూ..ఆ వ్యవస్థను, ఈ వ్యవస్థను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ యాక్టివిస్టులను, పత్రికలను దూరం చేయాలని చేయాలని కుట్రలు చేస్తున్నారు.

### మనీ లాండరింగ్ కేసు బయటకు వస్తుందని బాబుకు భయం..

చంద్రబాబుకు ఉలుకెందుకో..ఏదైన సంఘ విద్రోహ శక్తులతో కలిసి కార్యాకలాపాలు మొదలు పెట్టారా? ఏదో ఒక ఘటనకు పాల్పడి రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నారా? లేదా గతంలో పాల్పడిన మనీ ల్యాండరింగ్ బయటకు వస్తుందని భయమా? ఎందుకు భయపడుతున్నారు. మీ పోన్లు ట్యాపింగ్‌కు పాల్పడాల్సిన అవసరం మా ప్రభుత్వానికి లేదు. ఏదో విధంగా ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని, బురద జల్లాలని చూడటం సరికాదు. మీ వద్ద ఏదైనా ఆధారం ఉంటే చూపించండి. ఆంధ్రజ్యోతి కథ ఇంకో ప్రెస్‌మీట్లో చెబుతా. ఏదో గుడ్డ కాల్చి మొహన వేస్తే సరిపోదు.

### సీఎం వైయస్ జగన్ మంచి కార్యక్రమాలు ప్రారంభిస్తుంటే..

ప్రజల్లో బలం లేని మీరు మీడియా బలం ఉందని ఏదో ఒకటి బురద జల్లితే ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇలాంటివి సాధ్యం కావు. ఎన్నికల్లో ఇవన్నీ గమనించిన ప్రజలు మీకు గుణపాఠం చెప్పారు. మీడియాతో రాష్ట్రాన్ని పరిపాలించాలనుకోవడం, ప్రజావ్యతిరేకతను సృష్టించాలనుకోవడం, లేనిపోనివి చెప్పడం మంచిది కాదు. ఇవాళ సీఎం వైయస్ జగన్ అనేకమైన మంచి కార్యక్రమాలు ప్రారంభిస్తుంటే..మీ పత్రికల్లో ఏదో ఒకటి రాస్తూ ప్రజల దృష్టి మరల్చాలని చూస్తున్నారు. మీరు సంఘ విద్రోహశక్తులతో కలిసిపోయారా?, రాష్ట్రంలో అశాంతిని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నారా? ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని చూస్తే అది సాధ్యం కాదని అంబటి రాంబాబు హెచ్చరించారు. ఇప్పటికైనా చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు మానుకొని వాస్తవాలకు దగ్గరగా మాట్లాడాలని అంబటి రాంబాబు సూచించారు.

## డాక్టర్ సనపల సీతారాంకు పలువురి నివాళులు



మాధవధార : మాధవధార ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యులు సనపల సీతారాం ఇటీవల మృతి చెందిన విషయం విదితమే . ఆయన సంతాప సభ కార్యక్రమం మాధవధార లో గల ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి తో పాటు ప్రముఖులు, పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో పేద ప్రజలకు ఉచితంగా వైద్యం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. అదేవిధంగా పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు తోడ్పాటును అందించారని అన్నారు. సెంట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ కార్యదర్శిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇటువంటి సేవకులు ప్రజల మధ్య లేకపోవడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, ప్రముఖ పారిశ్రామికవేత్త పేడాడ నరసింహారావు, 50 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వావిళ్ళపల్లి ప్రసాద్, 51 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రొయ్య వెంకటరమణ,ఉపాధ్యాయులు సనపల ఉమాపతి, ప్రముఖ వైద్యులు, పారిశ్రామిక వేత్తలు, సంఘ సేవకులు, కుటుంబ సభ్యులు, మాధవధార ప్రజలు నివాళులు అర్పించారు.

### సంప్రదాయబద్ధంగా కుటుంబంతో కలిసి
## ఎవరి ఇంట్లో వారు పూజలు చేసుకోవాలి

**విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు**



విశాఖపట్నం : కరోనా వైరస్ విస్తృతంగా వ్యాపిస్తున్న తరుణంలో ప్రజలెవ్వరూ వినాయక చవితి ఉత్సవాల పేరుతో మండపాలు ఏర్పాటు చేయవద్దని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎవరి ఇంటిలో వారు వినాయక పూజలు చేసుకోవాలని కోరారు. సంప్రదాయ బద్ధంగా కుటుంబంతో కలిసి ఎవరి ఇంట్లో వారు ప్రశాంతంగా పూజలు చేసుకొని భగవంతుని ఆశీస్సులు పొందాలని సంకు కోరారు.

తద్వారా మన కుటుంబానికి,సమాజానికి ఏంటో మేలు చేసినవారమవుతామని సంకు అభిప్రాయ పడ్డారు. నగర అధికారులు కూడా నగర పరిధిలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఎంటువంటి అనుమతులు మంజూరు చేయవద్దని సంకు కోరారు.

## అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి



భీమునిపట్నం : భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహరీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భాజపా భీమిలి అధ్యక్షుడు లయన్. డాక్టర్.సత్తరవు వాయునందనరావు, అలాగే జీవీఎంసీ 4వ డివిజన్ అధ్యక్షుడు బత్తిన వెంకట రమణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర భాజపా కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి మాట్లాడుతూ వాజపేయి సంకీర్ణ రాజకీయాలకు పితామహుడుగా అభివర్ణించారు, విద్యార్థిగా ఉన్నప్పుడే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమలో పాల్గొని జైలుకెళ్ళారని, తరువాత శ్యామా ప్రసాద్ ముఖర్జీ దీనదయాల్ ఉపా ధ్యాయ స్థాపించిన జనసంఘ్ లో వారి యొక్క అడుగుజాడల్లో నడిచి రాజకీయాల్లో ఆరితేరిన మహెూన్నత వ్యక్తిగా కొనియాడారు, ఈ కార్యక్రమంలో 3 డివిజన్ జనరల్ సెక్రెటరీ రాజ్ పురోహిత్ కుమార్, బిజెపి నాయకులు, న్యాయవాది ఎన్.జనార్ధనరావు, ఎం.సునీల్, కార్యదర్శి కె.రాజారావు, 4వ డివిజన్ ఉపాధ్యక్షుడు సురాడ ఎల్లారావు, రాగతి అప్పన్న, డివిజన్ కార్యదర్శి కాళీ ప్రసాద్, మహిళా మోర్చా నాయకురాలు కురందాసు చిట్టెమ్మ, గ్రామ పెద్ద ముల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుండి 26వరకు నిరసన వారాన్ని జయప్రదం చేయండి



విశాఖపట్నం : కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 20 నుండి 26 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం ఆలిండియా కమిటీ పిలుపునిచ్చింది. విశాఖలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ 16 డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను ఈ రోజు జగదాంబ వద్ద గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సదర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి. కుమార్‌లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ రెండొవ సారి అధికారం లోకి వచ్చాక ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కారుచౌకగా కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడు తున్నారన్నారు. ప్రజలందరూ కరోనా వైరస్‌తో ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకోవ ల్సింది పోయి వారిపై తీవ్రమైన దాడి చేస్తుందన్నారు. ప్రస్తుత కష్టకాలంలో ప్రజలందరికీ నెలకి రూ. 7,500/-లు ఆరు నెలల పాటు ఇవ్వాలని, ప్రతి మనిషికి 10 కేజీల బియ్యం, ఆహార వస్తువులు ఇవ్వాలన్నారు. లాక్‌డౌన్ కాలానికి కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని కల్పించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, కరోనా రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని, కార్పొరేట్ హాస్పటల్స్ దోపిడీని అరికట్టాలని, రైతులకు హానిచేసే 3 ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీ నుండి 26 వరకు విశాఖలో అన్ని సచివాలయాలు, వార్డు, మండల కార్యాలయాలు వద్ద నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు.

### శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో
## రేపటితో ముగియనున్న శ్రావణలక్ష్మీ పూజలు



విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మీ దేవస్థానంలో శ్రావణలక్ష్మీ పూజలు ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, సౌభాగ్య ప్రదాయిని అయిన విశాఖ నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా తేది: 21-07-2020 నుండి జరుగుచున్న శ్రావణలక్ష్మీ పూజలు తేది: 19-08-2020తో ముగియనున్నాయి. కోవిడ్ 19-నియమ నిభంధనలు కారణంగా పరోక్షంగా ఉభయదాతల పేరున పూజ నిర్వహించి వార్కి కుంకుమ, ప్రసాదములు పంపుట జరిగుచున్నది. ఈ పూజ రుసుము రూ. 400/-లు, ఆసక్తి గల భక్తులు ఆంధ్ర బ్యాంక్, కొత్తరోడ్, అకౌంట్ నెం 060810011006691

ఐఎఫ్ఎస్‌సి కోడ్ : ఎఎన్‌డిబి 0000608లో చేలించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా టాన్స్‌ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సేక్షన్ వివరాలు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు ఈ క్రింది ఫోన్ నంబర్లకు తెలియపరచవచ్చును.

వాట్సప్ నెంబర్లు/ఫోన్ 9550758133, 6302260299 లేదా ఇ-మెయిల్ ఐ.డి endow-eokanaka@gov.in ద్వారా గాని తెలియపరచవలెను. వీటితో పాటు ఈ క్రింది ఆర్జిత సేవలకు కూడా పై నెంబర్ల నందు సంప్రదించవచ్చును 1. శ్రీ అమ్మవారి అష్టోత్తర కుంకుమ పూజ రూ. 50/2. శ్రీ అమ్మవారి క్షీరాభిషేఖం రూ. 200/3. శ్రీ అమ్మవారి పంచామృతాభిషేకం రూ. 516/4. శ్రీ అమ్మ వారి అష్టదళ పద్మారాదన - రూ. 1116/-(ప్రతి మంగళవారం) 5. శ్రీ చక్రనవవర్ణార్చన రి లక్ష్మీ హెూమం - రూ. 2516/-(పౌర్ణమి రోజున మాత్రమే).



32వవార్డు పూతివారి మాన్యం నివాసి సరగడ భావన విద్యార్థికి కాలేజి ఫీజు కొరకు సహాయం చేస్తున్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్. వార్డ్ కార్యదర్శి సారిపల్లి మహేష్, కొండలరావు, కృష్ణ, బలు, శ్రీను పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును కమిషనర్ డా. జి. సృజన, టోల్ ఫ్రీ నం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోనుకు సంబందించి 02, 2వ జోనుకు సంబందించి 06, 3వ జోనుకు సంబందించి 02, 4వ జోనుకు సంబంధించి 01, 5వ జోనుకు సంబందించి 05, 6వ జోనుకు సంబందించి 02, మొత్తము 18 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. మరియు ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులతో పాటూ, స్పందన కార్యక్రమాలలో స్వీకరిం చిన ఫిర్యాదులు, మున్సిపల్ పరిపాలన శాఖ వెబ్ సైట్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధా న్యత ఇవ్వాలని కమిషనర్ డా. జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎ. వి. రమణి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతి రావు, సి.సి.పి. విద్యుల్లత, సి.ఎం.ఓ.హెచ్. సి.ఎం.ఓ.హెచ్. డా. కె.ఎల్.ఎస్.జి. శాస్త్రి, డి.సి.ఆర్.ఫణిరామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### జ్యూట్ మిల్ కార్మికులకు పూర్తి బకాయిలు చెల్లించేవరకు
## యంత్రాలు కదిలనివ్వం : ఐఎన్‌టియుసి



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ ఐఎన్‌టియుసి సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు కాకర్లపుడి వరహల రాజు మాట్లాడుతూ జ్యూట్ మిల్ యజమాని కె.కె.బజోరియా కార్మికులు విషయంలో ఎప్పటికప్పుడు నమ్మకద్రోహం చేస్తున్నారని అన్నారు.కార్మికులు కు పూర్తి బకాయిలు చెల్లించే వరకు యంత్రాలు కదిలే సమస్య లేదన్నారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రతి కార్మికుడుకి ఇరవై ఏడువేల రూపాయిలు అప్రెంటిస్ కార్మికుల కు పదివేల రూపాయులు చెల్లించాల్సింది చెల్లించాలని అన్నారు. ఇచ్చిన అవకాశాలు పన్నెండు సంవత్సరాలు నుండి ఇస్తూనే ఉన్నాము. కాని యజమాని సద్విని యోగం చేసుకోలేదన్నారు మంత్రి అవంతి శ్రీనివాసరావు పిలిస్తే ఇంటక్ సబ్ కమిటీ కలసి మాట్లాడతారని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటరమణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జీరు వెంకటరెడ్డి, కొయ్యి సూరి గురువులు, సరగడ సూరిబాబు, సరగడ శ్రీరామ్మూర్తి, గండిబోయిన రామినాయుడు, పల్లా అప్పారావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## జివియంసికి 400 హోమ్ క్వారంటైన్ కిట్లు వితరణ చేసిన రోటరీక్లబ్



విశాఖపట్నం : రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, జివిఎంసి కార్యాలయంలో కమిషనర్ సృజనకు 400 హెూమ్ క్వారంటైన్ కిట్లు అందజేశారు. ఈ కిట్లను ఆరోగ్య విభాగం ద్వారా కోవిడ్ -19 రోగులకు పంపిణీ చేయనున్నారు. మొత్తం 1000 హెూమ్ క్వారంటైన్ కిట్లు కావలసి వుంది. విశాఖ పట్నం కెమిస్ట్స్ సొసైటీ అధ్యక్షుడు బాగమ్ శ్రీనివాసరావు సమన్వయంతో, కిట్ యొక్క విషయాలు మరియు వాడకాన్ని జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రికి మరియు జివిఎంసి కమిషనర్ గారికి వివరించారు.

రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పోర్ట్ సిటీ, అవసరమైన వారికి సేవ చేయడానికి ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రోటేరియన్ కెప్టెన్ ఆర్ ఎస్ కాళి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కార్యదర్శి రోటేరియన్ విఠల్ ప్రసాద్ మరియు వైజాగ్ వాలంటీర్స్ సతీష్ పాల్గొంన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 5 వ వార్డు మారికవలస లో ముఖ్యమంత్రి మహిళల కోసం జగనన్న చేయూత ప్రవేశపెట్టిన పథకం అందుకున్న మహిళలు ఆనందంతో ముఖ్యమంత్రి చిత్ర పఠానికి మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు రావు అదర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చాలా పధకాలు ప్రెవేశపెట్టిందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన మీదనే దృష్టి పెట్టారని, ప్రజాపాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారనీ ఆయన అన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో చేకూరి రజని, రిషి, ప్రసాద్ మరియు కాలనీ వాసులు గాయత్రీ, లక్ష్మి, సీత, కావ్య తదితరులు పాల్గున్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ పునఃనిర్మాణం

విశాఖపట్నం : జివియంసి 36వవార్డులో శ్రీ అరుంధతీయ సమాజం ఆధ్వర్యంలో

రంగిరీజు వీధిలో శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ పునః నిర్మాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వేద మంత్రాల నడుమ విగ్రహ పునఃప్రతిష్ట చేపట్టారు. విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, ద్రోణంరాజు శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు.

స్థానిక వార్డు నాయకులు కొప్పుల వెంకటరావు, స్వర్ణలత, కోరుకొండ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారతే
## వైకాపా ప్రభుత్వం లక్ష్యం



గాజువాక : మహిళా సాధికారతే వైకాపా ప్రభుత్వం లక్ష్యంమని మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో రానించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నారని 66వ వార్డు వైకాపా అధ్యక్షుడు, కార్పొరేటర్ అభ్యర్థి సౌకత్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వైస్సార్ చేయూత పథకం అమలు చేసిన సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. 66వ వార్డు పార్టీ కార్యాలయంలో సౌకత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 18,750 చొప్పున రానున్న 4ఏళ్ల లో రూ.75 వేలు అందనున్నాయన్నారు. నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు పడుతుందన్నారు. వైఎస్సార్ చేయూత పథకంద్వారా బి సి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీకి చెందిన 45 ఏళ్లు దాటి 60 ఏళ్ళు నిండిన మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. అక్కాచెల్లెమ్మల జీవితాలలో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఈ పథకానికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు సుమతి, మహిళా సెక్రెటరీ మంగ ,విశాఖ మహిళ కార్యదర్శి జ్యోతి, భాగ్యలక్ష్మి, ఉమాదేవి ,లక్ష్మీ ,కౌసర్ వార్డు సెక్రటరీ కుప్పిలి సత్యనారాయణ, వార్డు మైనార్టీ ప్రెసిడెంట్ ఫజులు రెహమాన్, సీనియర్ నాయకులు పేరం రామకృష్ణారెడ్డి ,ఖలీల్ రెహమాన్, రబ్బానీ, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## వేద కాలములో..లిపి యున్నది

రాజనీతి మొదలుకొని కంప్యూటర్ సాంకేతికత వరకు భిన్న రంగాలలో పరిజ్ఞాన సంపన్నుడైన పీవీ నరసింహా రావుకు చరిత్ర, సంస్కృతి, వైదిక సాహిత్యాదులపైనా అపారమైన అవగాహన ఉన్నది. ఆయన వేద సాహిత్యంపై చేసిన ఆలోచనాత్మకమైన వ్యాఖ్యలు పరిశోధనార్హమైనవి. వేద విభజన క్రమాన్ని గోరు ముద్దలు పెట్టినట్టుగా అతి సరళంగా వివరించడం ఆయనకే సాధ్యం. వేదకాలంనాడు లిపి యున్నదంటూ ఆయన చేసిన తార్కిక వివరణ విశేషమైనది, పరిశోధనలను ప్రేరేపించేది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించిన 'ఋగ్వేద సంహిత'కు పీవీ నరసింహారావు వ్రాసిన పరిచయ వ్యాసమిది.

వేదములు మన ప్రాచీన భారతీయ మహర్షులు ద్రష్టలుగా అవతరింపజేసిన అపౌరుషేయ మహాసంపదలు. 'అనంతా వై వేదా' అని వేదమే పేర్కొన్నట్టు వాస్తవమునకు వేదములు అనంతములు. అనంతములైన ఈ వేదములలో మనకు లభ్యమైనవి కొన్ని మాత్రమే. మొదట వేదమొక్కటిగానే అవతరించగా దానిని చతుర్వేదములగు ఋగ్వేద - యజుర్వేద - సామవేద - అధర్వ వేదములుగా వేదవ్యాస మహర్షి విభజించి ప్రచారక ప్రవక్త అయినట్టు ప్రసిద్ధి కలదు. వేదమును నాలుగు వేదములుగా విభజించి ప్రచార మొనరించిన తొలి మహర్షి పైల మహర్షియని కొందరు భావింపగా, కపిల మహర్షి యని మరికొందరు తలంచినారు.


ఏకైకమైన వేదము చతుర్వేదములుగా విభజితమైనప్పటికిని చతుర్వేదములు సైతము మహత్తరాలైన బృహత్తర గ్రంథాలుగా నుండి అధ్యయన అధ్యాపనలకు క్లిష్టముగా ఉన్నందువల్ల మన మహర్షులే ప్రాచీనకాలములో ఋగ్వేదమును 2శాఖలుగను, యజుర్వేదమును 101 శాఖలుగను, సామవేదమును సహస్ర శాఖాత్మకముగను, అధర్వవేదమును నవసంఖ్యా పరిమిత శాఖలుగను విభజించి వివిధ శిష్య బృందములకు ఒక్కొక్క శాఖ వంతున బోధించి విభిన్న శాఖలను పరివ్యాప్తి చెందించి ప్రచార మొనరించిరి. 21 శాఖలుగా విభజితమైన ఋగ్వేద శాఖలలో ఐతరేయ శాఖ- శాకలశాఖ-పౌఙ్గియ శాఖ అన్న త్రివిధ నామాలతో నిర్దిష్టమైన ఒకే ఒక సంహితా గ్రంథము మనకు లభ్యమై విస్తృత ప్రచారము పొందినది.

అత్యంత ప్రాచీన కాలము నుంచి ఒక్క ఋగ్వేదమే కాక మిగిలిన వేదశాఖలు కొన్ని మాత్రమే గురుశిష్య పరంపరగా అధ్యయన ఆధ్యాపనలతో కూడా సురక్షితముగా నిలిచి యున్నవి. వేదాలు, కేవలము గురుశిష్య పరంపరలో అధ్యయన అధ్యాపనల రూపములో మాత్రమే కాక, ఆదినుండియు వేదముల లేఖనమునకు సంబంధించిన 'లిపి' యేర్పడియున్నదనియు, పుస్తకరూపంలో వ్రాసియుంచుట ద్వారా కూడా మన మహర్షులు వేదములను రక్షించినారనియు డాక్టర్ వల్లమూడి గోపాలకృష్ణయ్య గారు తమ పీఠికలో వివరించినారు. దీనివల్ల ప్రాచీన భారతీయ ఆర్షవ్మాయ వ్యవస్థ యెంత సుస్థిరముగా వెలుగొందినదో మన మూహించవచ్చును.

ప్రస్తుతము భారతదేశములో విస్తృత ప్రచారములో నుండి మనకు లభ్యమానమైన ఋగ్వేద ఐతరేయ శాఖ కాత్యాయన ముని సంపాదితమైనది. అధ్యయన రూపమునేగాక గ్రంథరూపమున గూడ ఋగ్వేదములోని సూక్తములకు, అధ్యాయములకు, అష్టకములకు - మండలములకు ఒకానొక క్రమ వ్యవస్థ నేర్పరచిన వ్యక్తులలో కాత్యాయన మహర్షి ఒకరు. అనంతమైన వేదమునకు ఆద్యంతములు పేర్కొనుట సాధ్యము కాకున్నను అధ్యయన అధ్యాపనలకు ఏదో ఒక క్రమ వ్యవస్థ ఆవశ్యకము. అందువల్ల సకారణముగానే ప్రాచీనులొక క్రమ మేర్పరచిరి. సృష్టి వ్యవస్థకు మూలము అగ్ని కాబట్టి అగ్నిసూక్త మాదిగా ఋగ్వేద శాకల శాఖను ప్రాచీనులు రూపొందించినారు.

ఈ ఋగ్వేద శాకల శాఖ కాత్యాయన ముని సంకలిత సంహితకు పూర్వమే సాంఖ్యాయన మహర్షి ఒక సంహితను, బాష్కల మహర్షి మరొక సంహితను, శౌనక మహర్షి వేరొక సంహితను రూపొందించినట్టు కొన్ని వివరాలతో డాక్టర్ గోపాలకృష్ణయ్యగారు పీఠికలో వివరించినారు. ఈ విషయములన్నింటిని పరిశీలించగా చరిత్రకారులూహించిన కాలమునందేకాక అత్యంత ప్రాచీన వేదకాలములోనే భారతీయుల లేఖనాస్వరూపమైన 'లిపి' చాల సువ్యవస్థితమై యున్నదని చెప్పక తప్పదు. లిపి - లేఖన వ్యవస్థయే లేనిచో ఋగ్వేద మండలి ఒకే ఒక శాఖకు ఇన్ని సంహితలు యేర్పడియుండేవి కావు. కాగా, వేదకాలమున లిపి ఉన్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

# తెలంగాణలో కొత్తగా 894 కరోనా కేసులు



హైదరాబాద్ : రాష్ట్రంలో గడిచిన 24 గంటల వ్యవధిలో 894 కరోనా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది. ఇందులో ఒక్క గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే 147 నమోదయ్యాయి. ఇప్పటి వరకు రాష్ట్రంలో 92,255 కరోనా పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా, వైరస్ ప్రభావంతో ఇవాళ 10 మంది మృతి చెందగా, మొత్తం మరణించిన వారి సంఖ్య 703కు చేరింది. ఇవాళ 2,006 మంది వైరస్ బారి నుంచి కోలుకొని ఇళ్లకు వెళ్లగా, మొత్తం 70,132 మంది డిశ్చార్జి అయ్యారు. మరో 21,420 మంది మంది దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. ఇంట్లో, ఐసోలేషన్ కేంద్రాల్లో 14,404 మంది ఉన్నారు. గడిచిన 24 గంటల వ్యవధిలో 8794 మందికి కొవిడ్ -19 పరీక్షలు చేయగా, ఇప్పటి వరకు 7,53,349 మందికి టెస్టులు చేసినట్లు పేర్కొంది.

గడిచిన 24 గంటల వ్యవధిలో జీహెచ్ఎంసీ పరిధిలో 147, రంగారెడ్డి జిల్లాలో 85, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో 51 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వివరించింది. భద్రాద్రి కొత్తగూడెంలో 9, ఖమ్మంలో 44, వరంగల్ అర్బన్‌జిల్లాలో 44, వరంగల్ గ్రామీణ జిల్లాలో 9 చొప్పున, ఆదిలాబాద్ జిల్లాలో 10, జగిత్యాల జిల్లాలో 31, జనగామా జిల్లాలో 7, జోగులాంబా గద్వాల జిల్లాలో 21, నల్గొండ జిల్లాల్లో 37, కామారెడ్డి జిల్లాల్లో 7, సిద్దిపేట జిల్లాల్లో 58, సిరిసిల్ల జిల్లాల్లో 2, గద్వాల జిల్లాల్లో 21, పెద్దపల్లి జిల్లాల్లో 62 , సూర్యాపేట జిల్లాల్లో 12, నిజామాబాద్ 38, మహబూబాబాద్ జిల్లాల్లో 31 కేసులు నమోదైనట్లు వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది.

# భారత్‌లో 3కోట్ల కరోనా టెస్టులు..!

## నిన్న ఒక్కరోజే 7లక్షల 31వేల శాంపిళ్లకు పరీక్ష



దిల్లీ: దేశంలో కరోనా వైరస్ తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో కొవిడ్ నిర్ధారణ పరీక్షలను ఆయా ప్రభుత్వాలు ముమ్మరం చేశాయి. దేశవ్యాప్తంగా గత కొన్నిరోజులుగా నిత్యం దాదాపు 6నుంచి 8లక్షల శాంపిళ్లకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. తాజాగా నిన్న ఒక్కరోజే మరో 7లక్షల 31వేల శాంపిళ్లకు కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు భారత వైద్య పరిశోధనా మండలి(ఐసీఎంఆర్) వెల్లడించింది. దీంతో ఆగస్టు 16వరకు దేశంలో మొత్తం 3కోట్ల 41వేల (3,00,41,400) శాంపిళ్లకు కొవిడ్ టెస్టులు పూర్తిచేసినట్లు ఐసీఎంఆర్ పేర్కొంది. ఆగస్టు 12వ తేదీన ఒక్కరోజే దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8లక్షల 30వేల పరీక్షలు నిర్వహించారు. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొవిడ్ టెస్టులు అధికంగా చేపడుతున్నారు. బిహార్, గుజరాత్, యూపీ, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో కొవిడ్ టెస్టుల సంఖ్య తక్కువగా ఉందని ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు. ఈ రాష్ట్రాల్లో కొవిడ్ టెస్టుల సంఖ్య భారీగా పెంచాల్సి ఉందని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించిన విషయం తెలిసిందే.

**భారీగా పెరిగిన కొవిడ్ నిర్ధారణ కేంద్రాలు..**

దేశంలో వైరస్ వ్యాప్తిని కట్టడిచేసేందుకు టెస్టుల సంఖ్యను భారీగా పెంచాల్సిన అవసరాన్ని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సూచిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే దేశవ్యాప్తంగా కొవిడ్ నిర్ధారణ కేంద్రాలను భారీగా పెంచింది. జనవరి 23వరకు దేశంలో ఒకేఒక్క టెస్టింగ్ కేంద్రం ఉండగా మార్చి 23వరకు ఆ సంఖ్య 160కు పెంచింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కొవిడ్ నిర్ధారణ పరీక్షలు జరిపేందుకు 1470 కేంద్రాలకు ఐసీఎంఆర్ అనుమతినిచ్చింది. వీటిలో 969 ప్రభుత్వ ల్యాబ్‌లు ఉండగా, 501 ల్యాబ్‌లు ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నాయి. దేశంలో కరోనా నిర్ధారణ కోసం ఆర్‌టీ-పీసీఆర్‌తోపాటు ట్రూనాట్, సీబీనాట్ విధానాలను అనుసరిస్తున్నారు.

ప్రపంచంలో అత్యధికంగా కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ఇప్పటికే 7కోట్ల మందికి కొవిడ్ పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అధిక టెస్టులు చేస్తోన్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు ట్రంప్ పలుమార్లు స్పష్టం చేశారు. అయితే, వైరస్ తీవ్రత అధికంగా ఉన్న రష్యాలోనూ కొవిడ్ టెస్టులు భారీస్థాయిలో చేపడుతున్నారు. ఇప్పటికే అక్కడ 3కోట్లు టెస్టులు చేసినట్లు సమాచారం. ఇక కరోనా వైరస్‌కు మూలకారణమైన చైనాలో ఇప్పటివరకు 9కోట్ల మందికి కొవిడ్ టెస్టులు నిర్వహించినట్లు చైనా మీడియా పేర్కొంది. కానీ, దీనిపై చైనా ప్రభుత్వం అధికారిక ప్రకటన మాత్రం లేదు.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబయి: దేశీయ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. సోమవారం ఉదయం ప్రారంభమైన మార్కెట్లు ఆద్యంతం ఒడుదొడుకులకు లోనయ్యాయి. చివరికి సెన్సెక్స్ 173 పాయింట్ల లాభంతో 38,050.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 69 పాయింట్లు లాభపడి 11,247.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 74.88గా ఉంది. నిఫ్టీలో ఎన్టీపీసీ, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

సుప్రీం కోర్టులో ఏజీఆర్ బకాయిలపై విచారణ మార్కెట్‌పై ప్రభావాన్ని చూపింది. పవర్, మెటల్, ఆటో రంగాల షేర్లు లాభాలు చవిచూడగా.. బ్యాంకింగ్ షేర్లు నష్టాలు ఎదుర్కొన్నాయి.

# నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

- నాణ్యత లోపంతో కూలిపోవడం బాధాకరం; తిరిగి వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ప్రజలకు హామీనిచ్చిన ఎమ్మెల్యే
- ఇలాంటి వంతెనలు నియోజకవర్గ పరిధిలో ఎన్ని ఉన్నాయో వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకొంటానని హామీ
- జగనన్న ప్రభుత్వం ఇచ్చిన 490 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రకటన



అరకు రూరల్: నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తప్పవని అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ హెచ్చరించారు. డుంబ్రిగుడ మండలం, కించుమండ లోకుప్పకూలిని చంపంగి గెడ్డ వంతెనను సందర్శించి అక్కడి గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందులో బాగంగా ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ యొక్క చంపంగి గెడ్డ నాణ్యత లేని వంతెనను బట్టి చూస్తే గత పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దంపడుతుందని ఎందుకంటే వారి హయాంలో కట్టిన అతి కొద్ది రోజుల్లోనే ఈ వంతెన కూలిపోవడం బట్టి చుస్తే ఎంతో ప్రజాధనం దుర్వినియోగం చేసారో తెలుస్తుంది కానీ ఇప్పటి మా ప్రభుత్వం మా నాయకులు జగన్ మోహన్ రెడ్డి గిరిజనులా శ్రేయస్సు కోరి మనలను ఎంతో ప్రేమిస్తూ మన నియోజకవర్గ అభివృద్ధి కొరకు 490కోట్ల రూపాయల నిధులను సమకూర్చారు,ఈ విషయమై మనం ఆయనకు రుణ పడి ఉండాలని తెలియచేసారు

కచ్చితంగా ఈ నాణ్యత లేని వంతెన కట్టిన వారి విషయం మై చర్యలు తీసుకుంటామని అలాగే ఈ చంపంగి గెడ్డ వంతెన మరల పునర్ ప్రారంభించే విశయమై సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారి తో మాట్లాడి ఈ వంతెన సమస్యను అతి కొద్ది రోజుల్లోనే పరిష్కరిస్తానని శాసన సభ్యులు గ్రామస్తులకు మాటివ్వడం జరిగింది ఇది విన్న గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



*కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి చాకలి గడ్డ పోర్ట్ క్వార్టర్స్‌లో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్, కంచరపాలెం పోలీసుల దాడి. 13 మందిని అదుపులోకి తీసుకున్నారు, వారి నుండి ఎనభై వేల రూపాయల నగదు స్వాధీనం. కంచరపాలెం పోలీసులు కేసు నమోదు*

# సుప్రీంలో ఏపీకి చుక్కెదురు..

అమరావతి : సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి మరోసారి చుక్కెదురైంది. అమరావతిలో ఇళ్ల స్థలాల పంపిణీ, ఆర్5 జోన్ విషయంలో హైకోర్టు ఉత్తర్వులను దేశ సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు విచారణ సరిగానే జరిగిందని సీజేఐ బొబ్డే అభిప్రాయపడ్డారు. హైకోర్టులో కేసు తుది విచారణ ముగించాలని సుప్రీంకోర్టు సూచించింది.

రాజధాని మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ గృహ నిర్మాణ జోన్ (ఆర్-5 జోన్)పై గతంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని హైకోర్టు సస్పెండ్ చేసింది. విచారణ పూర్తయ్యే వరకూ గత ఉత్తర్వులను సస్పెండ్ చేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది.



జిల్లా సంక్షేమ, ఆసరా జాయింట్ కలెక్టర్ గా సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన ఆర్.శ్రీరాములు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ని గౌరవపూర్వకంగా విశాఖలోని ఆయన నివాసంలో కలిశారు.

# పునరావాస కేంద్రాలకు ఆరువేల మంది తరలింపు

## - ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : గోదావరికి వరద ఉధృతితో ధవళేశ్వరం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో సమీప ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జి మంత్రి ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. తూర్పుగోదావరి జిల్లాలో అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలను గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్న ఆయన స్వయంగా తాను మంగళవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 68 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఆరు వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని, ఇంకా మరింత ఎక్కువ మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని చెప్పారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం విధించిన కరోనా నియమాలను పాటిస్తూ సహాయక చర్యల్లో పాల్గొన్న అధికారులు సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలోని మంత్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సహాయ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని కృష్ణదాస్ వివరించారు.



**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల పై ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు - నేడు కార్యక్రమం లో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 91వవార్డు గోపాలపట్నం బాలురు ప్రాథమిక ఉన్నత పాఠశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధికారులు, బెహరా భాస్కరరావు మరియు వార్డు అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ తదితరులు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.**

## కోవిడ్-19 మృతదేహ నిర్వహణపై మార్గదర్శకాలు

పెద్దాపురం : భారత ప్రభుత్వం ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు కుటుంబ సంక్షేమ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ వారి కోవిడ్-19 మృతదేహ నిర్వహణపై మార్గ దర్శకాలు అనుసరించి మృత దేహాలను దహనం చేయడానికి ఆటంకం కలిగించుట ఐపిసి సెక్షన్ 297, 341, 147, 148 క్రింద నేరమని తెలియ జేస్తూ అంత్య క్రియల సమయంలో ఎవరైనా ఆటంకం కలిగించినా, ఏవిధమైన సమస్యలు సృష్టించిన వారిపై తగుచర్యలు తీసుకోవలసి వస్తుందని రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దా పురం వారు పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది.

## కొత్త రైస్ కార్డు ఇచ్చిన ఫలితం లేదు

అనంతగిరి : అనంతగిరి మండలంలో కాశీపట్నం పంచాయతి పరిధిలో గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదని రేషన్ కార్డులు అర్హులైన అందరికీ పది రోజుల్లో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. తొలివిడతలో 11 రైస్ కార్డులు ఇవ్వడం జరిగింది. అయితే కొత్త రైస్ కార్డులు ఎవరికి కూడా రేషన్ ఇవ్వటం లేదు. రేషన్ డీలర్ ని అడగగా పై నుంచి మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు అని స్వయంగా తెలియజేశారు. విఆర్ఓ ని అడగగా పై అధికారులు మాకు ఏమీ చెప్పలేదు అని చెప్పడం జరిగింది. అయితే బాధితుల్లో ఒక వాలంటరీ కూడా ఉన్నారుబాధితులు దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను కోరడం జరిగింది.

## సరియా జలపాతంలో పడి యువకుడు మృతి



దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీ శివారు సరియా జలపాతంలో పడి యువకుడు మృతి చెందాడు. అనంతగిరి పోలీసులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నంలోని అక్కయ్యపాలెం పరిధి లలితా నగరానికి చెందిన ఎస్. మినాంక్ (20) ఆదివారం సరియా జలపాతానికి వచ్చాడు. జలపాతంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ నదిలో పడి గల్లంతు అయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సోమవారం గాలింపు చర్యలు చేపట్టడంతో గల్లంతు అయినా యువకుడి మృతదేహం లభ్యమైంది. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డి-వార్మింగ్ మాత్రలు పంపిణీ



దేవరాపల్లి : డి-వార్మింగ్ మాత్రలతో నులిపురుగులను తరిమికొడదామని వేచలం పిహెచ్‌సి వైద్యాధికారిణి బి.హారిక అన్నారు. ఇంటింటి సర్వే కార్యక్రమం సోమవారం చేపట్టి మాత్రలు పంపిణీ చేశారు.పీ హెచ్ సి పరిధిలో 2667మంది పిల్లలను కవర్ చేయవలసి ఉండగా సోమవారం ఒక్కరోజే 1227 మంది పిల్లలకు ఈ డి-వార్మింగ్ మాత్రలు పంపిణీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. కరోనా విపత్కర సమయంలో ఎటు వంటి జాగ్రత్తలతో కరోనా తరిమికొట్టొచ్చు,అను ఆరోగ్య సూత్రాలు అంశాలతో తమ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి తెలిసేలా వివరించారు. ఈ డి- వార్మింగ్ మాత్రలు పంపిణీ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నెహ్రూల స్ఫూర్తితో...
### సీఎం జగన్ పేదల కోసం పాలన సాగిస్తున్నారు : ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం : గాంధీ నెహ్రుల స్ఫూర్తితో.. సీఎం జగన్ పేదలకోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. రాష్ట్ర పాలన సాగిస్తున్నారని ద్రోణంరాజు శ్రీనివాస్ కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు.. మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా పేద బాలికలకు దుస్తులు పంపిణీ





భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా కలిగొట్ల శ్రీరామ్ ఇంటివద్ద 50 మంది పేద బాలికలకు దుస్తులను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా చేసి ఇటివలే బదిలీ అయిన మిరియాల శేషగిరిబాబు సతీమణి సుజన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, విశ్రాంత బిఎస్ఎఫ్ కమాండెంట్ కేఎస్ఎన్. మూర్తి, కె.శ్రీనివాసు, కె.భానోజీరావు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే బాలల్లో నులిపురుగుల నివారణ
### - సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : సమాజంలోని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తే బాలల్లో నులి పురుగుల వ్యాధి నివారణ సాధ్యపడుతుందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. సోమవారం జాతీయ నులి పురుగుల నివారణకు దినోత్సవ సందర్భంగా మద్దిల పాలెం, కెఆర్ఎం కాలనీ లో ఐసిడిఎస్ అర్బన్ 2 ప్రొజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేసే కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు,పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే అవకాశాలు ఎక్కువని,పిల్లల్లో నులి పురుగులు వ్యాధి నివారణకు ప్రథమ ప్రాధాన్యత పరిసరాల పరిశుభ్రత తోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు ముఖ్యంగా పిల్లలు రక్త హీనత కారణంగా బలహీనంగా ఉండటం, నీరసం, నిస్సత్తువ కొలువై ఉంటుందన్నారు, ఈ వ్యాధి ప్రభావం మెదడు నుండి కాలేయం వరకు స్పష్టంగా కనిపించే అతి ప్రమాద, ప్రాణాంతకమైనదని అన్నారు. పిల్లలు బహిరంగ మల, మూత్రాలు విసర్జించకుండా ఉండేలాగా, చేతులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు ఈ వ్యాధి బారిన పడకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రతి ఏటా ఈ వ్యాధి బారిన పడకుండా మాత్రలు వేస్తూ,పిల్లల సమా జానికి బాధ్యతను గుర్తుచేస్తూ అవగాహన కార్యక్రమంగా నిర్వహిస్తూ ఉండడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆర్.సుబ్బలక్ష్మి, ఆశ కార్యకర్తలు కె.పద్మ, సీఆర్పీఎఫ్ కార్య దర్శి, ఎం.చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.




**సామాజిక న్యాయం చేయాలని న్యాయవాది మిత్రులకు 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని దానికి న్యాయవాదులు ఆర్థిక సాయం ద్వారా ఒక నిధిని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎం.అహ్మద్, బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్ కుమార్, గుడిపల్లి సుబ్బారావు, కుంచే మధు, బైపా రాంజీ తదితరులు పాల్గొన్నారు.**

## సంకీర్తన నిధికి విరాళం

విశాఖపట్నం : మహా నగర విశాఖ దువ్వాడ రాజీవ్ నగర్ శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న సంకీర్తనా నిధికి విశాఖపట్నం బాలయ్య శాస్త్రి లేఔట్ కు చెందిన జి.వెంకటలక్ష్మి వారి భర్త స్వర్గీయ డాక్టర్ జి.బాబు హరనాథ్ పేరున ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం సంకీర్తన నిర్వహించడానికి శాశ్వత నిధికి ఇరవై ఐదు వేల రూపాయలను విరాళంగా ఆశ్రమ కార్యదర్శి ఆర్.వి.ఎస్ రమేష్ కు అందజేశారు. అనంతరం ఆశ్రమ కార్యదర్శి దాతకు కృతజ్ఞతలు తెలిపి శ్రీ కుసుమ హరనాథ చిత్రపటాన్ని మరియు మాసపత్రిక ని దాతకు అందజేశారు. వీరితో పాటు ఆశ్రమ కమిటీ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యమ్.వి.రాజశేఖర్ ఆశ్రమ మేనేజర్ పాల్గొన్నారు.

## పిల్లల్లో నులిపురుగులను నిర్మూలించాలి



నులి పురుగుల మాత్రలు అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : పిల్లల్లో ఎనీమియాకు కారణమైన నులి పురుగులను నిర్మూలించాలని కేడిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రణతి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా కొయ్యూరు మండలం తోటలూరు ఏఎన్ఎం సబ్ సెంటర్‌లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్య సిబ్బంది దగ్గరుండి మింగించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డాక్టర్ ప్రణతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విధిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. వీటి వల్ల పిల్లల్లో ఎదుగుదల బాగుంటుందన్నారు. అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత ఈ మాత్రలను వేయాలన్నారు.

## వర్షపు నీటిలో వరి పొలాలు



పెద్దాపురం : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దాపురం పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పెద్దాపురం నుంచి గుడివాడ వెళ్లే రహదారిలో ఏలేరు కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీనికి అనుకుని ఉన్న వరి పొలాల్లోకి ఏలేరు కాలువ నీరు చేరింది. వివిధ గ్రామాల్లోని రహదారులు వర్షాలకు చిత్తడిగా మారాయి. కొన్నిచోట్ల దెబ్బతిన్నాయి.

### ముంపు నుంచి పంటల్ని రక్షించుకోవాలి

పెద్దాపురం : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎక్కడైనా వరి పంట ముంపు బారిన పడితే త్వరగా నీటిని బయటకు తీసేయాలని పెద్దాపురం వ్యవసాయశాఖ ఏడీఏ రత్నప్రశాంతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకటి, రెండు రోజుల్లో 20 కిలోల యూరియా, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను పైపాటుగా వేయాలన్నారు. నీరు బయటకు తీసే వీలు లేకుంటే పొలంలో 2 శాతం యూరియా( లీటరు నీటిలో 20 గ్రాములు కలిపి), లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ (లీటరు నీటిలో 10 గ్రాములు) మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. మొక్క జొన్న పంట నీరు బయటకు తీసేసి భూమి కొద్దిగా ఆరిన తర్వాత ఒక శాతం యూరియా (లీటరు నీటికి 10 గ్రాములు) పిచికారీ చేయాలన్నారు. ఎకరానికి 20 నుంచి 25 కిలోల యూరియా పై పాటుగా మొక్కకు అందించాలన్నారు. పత్తి పంటలో నీరు నిలిచిపోతే బూస్టర్ డోస్‌గా ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌ను నేల ఆరగానే పైపాటుగా వేయాలన్నారు.

### రైతులు అప్రమత్తంగా ఉండాలి

కాజులూరు : అధిక వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్ సూచించారు. మతుకుమిల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ముంపు బారిన పడ్డ వరిపొలాల్లో సాధ్యమైనంత త్వరగా నీటిని బయటకు పంపి, ఒకటి రెండు రోజుల తర్వాత 20 కిలోల యూరియా, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలన్నారు. నీరు తీయలేని పొలాల్లో లీటరు నీటికి 20 గ్రాముల యూరియా లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలన్నారు.

## పంట పొలాల పరిశీలన



వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గొలుగొండ : గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామంలో సోమవారం వ్యవసాయాధికారులు పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మధు సూధనరావు, సచివాలయ అగ్రి కల్చర్ సిబ్బంది, గ్రామ నాయ కులు పోలిరెడ్డి రాజ బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కరోనాపై నిర్లక్ష్యం వీడండి - ప్రజలకు కందుల నాగరాజు పిలుపు



విశాఖపట్నం : కరోనా మహమ్మారి నగరంలో విజృంభిస్తున్న సమయంలో ప్రజలు కొంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఒక ప్రకటనలో ఆందళోన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సూచించిన సూచనలను బేఖాతరు చేస్తూ మాస్కులు పెట్టుకోకుండా, కనీస దూరం పాటించ కుండా గుంపులు గుంపు లుగా తిరుగుతున్నారని, ముఖ్యంగా యువత మరీ నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎంతోమంది కేంద్ర,రాష్ట్ర మంత్రులు, గవర్నర్లు,అధికారులు సెలెబ్రెటీలు కూడా కరోనా బారిన పడ్డారనే విషయాన్నీ ప్రజలు గుర్తుంచుకోవాలని నాగరాజు కోరారు. అలాగే నగరంలో గుట్కా,ఖైనీలు విచ్చలవిడిగా అమ్ముతున్నారని వాటిని నములుతూ చాలామంది ఎక్కడ పడితే అక్కడే ఉమ్మేస్తున్నారని,అధికారులు వెంటనే గుట్కా ఖైనీలను నగరంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎవరికీ వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే వారితో పాటు వారి కుటుంబసభ్యులు,స్నేహితులు కరోనా మహమ్మారిని కొని తెచ్చుకున్నట్లేనని నాగరాజు వాఖ్యానించారు.ప్రజలందరూ ప్రభుత్వ సూచనలు పాటించి అధికారులకు, వాలంటీర్లకు సహకరించాలని కోరారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో జాగ్రత్తలు తీసుకొందని ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరిస్తే అతి తొందరలో కరోనా బారినుంచి బయటపడవచ్చని నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైవాడకు జలకళ

## - కొనసాగుతున్న సాగునీరు విడుదల





దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నీటిమట్టం ఆశాజనకంగా ఉండడంతో ఆయకట్టు భూములకు జలాశయం నుంచి సాగునీరు విడుదల కొనసాగుతుంది. జిల్లాలో సుమారు 15, 344 ఎకరాల ఆయకట్టు రైవాడ జలాశయం కింద ఉంది. దీని అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 112.21.మీటర్లు వద్ద నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 4 నుంచి ఆయకట్టుకు 200 క్యూసెక్కుల సాగునీరు విడుదల చేస్తున్నారు. జలాశయంలోకి 27 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో రైవాడ నిండు కుండలా కళకళలాడుతుంది. ప్రస్తుతం అడపా దడపా వర్షాలు కురవడం, జలాశయంలో నీరు పుష్కలంగా ఉండడంతో ఈ ఖరీఫ్ సీజన్ కు ఢోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయండి



దేవరాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పబ్లిక్ సెట్టర్లు ప్రైవేటీకరణ, రైల్వే, బ్యాంకింగ్ టెలికాం,అంచెలంచెలుగా పెంచిన పెట్రోల్, డీజిల్, ధరల పై రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర, కౌలు రైతుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు ఇలా పలు అంశాలపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఇందుకోసం అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మందుబాబులుకు అడ్డాగా సచివాలయం, చినస్కూలు?




పరవాడ : పరవాడ మండలము భరణికము గ్రామంలో గల సచివాలయము మరియు చినస్కూల్ కొంతమంది మందు బాబులుకు అడ్డాగా మారింది అనీ స్దానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రము పడ్డాగా మందుబాబులుకు స్కూల్, బడి, సచివాలయం అనే తేడా లేకుండా ఇటువంటి కార్యక్రమాలుకు శ్రీకారము చూడతున్నారు అని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామంలో నాటుసారా, బెల్ట్ షాపులు, గుడి, బడి, సచివాలయం పరిధిలో మద్యం సేవిస్తేచర్యలు తప్పవని ప్రభుత్వము హెచ్చ రించినప్పటికీ పలితము శూన్యమనీ పలువురు అంటున్నారు. ఇటువంటి అసాంగిక కార్యక్రమాలు నిర్వహిస్తే బాద్యత తీసుకోవల్సిన బాద్యత గ్రామ మహిళా పోలీసుకు వర్తిస్తుంది.. భరణికంగ్రామంలో మహిళా పోలీసు ఉన్నోట్టా... లేనోట్టా అని పలువురు గగ్గోలు పెడతున్నారు... సచివాలయం ,చినస్కూల్ మందుబాబులుకు కేరాఫ్ గా తయారుఅయ్యింది అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి ఇటువంటి గుడి, బడి, సచివాలయం దగ్గర మందుబాబులుకు కేరాఫ్ గా ఉండకుండా చర్యలూ చేపట్టాలనీ పలువురు కొరు తున్నారు. మహిళా పోలీసు మరియు స్ధానిక పోలీసులు ఇటువంటి సంఘటనలు పై చర్యలు తీసుకోకపోతే జిల్లా అదికారులుకు లిఖీత పూర్వకంగా పిర్యాదు చేస్తామనీ స్ధానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా స్ధానికఅదికారులు స్పందించి ఇటువంటి అసాంఘీక కార్యక్రమాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# గొలుగొండలో ఏపియుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

గొలుగొండ : సోమవారం గొలుగొండ మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. గొలుగొండ, కేడిపేట ప్రాంతాలకు చెందిన విలేకరులు అధిక సంఖ్యలో హాజరై ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గొలుగొండ తహ శీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఎస్సై నారాయణరావు చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంపల్లి చిన్నయ్యనాయుడు. పి.సత్యనారా యణలు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్.నానాజీ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జె.నరసింహమూర్తి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు ఆర్.బాబులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

# ప్రసాదం స్కీమ్ అభివృద్ధి పనులు పై అధికారులతో ఈఓ సమీక్ష



సింహాచలం : సింహాచల దేవస్థానం అభివృద్ధి కొరకై ఇటీవల సెంట్రల్ గవర్నమెంట్ ప్రసాద్ స్కీమ్ పేరట 53 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసినదే ఈ నేపథ్యంలో దేవస్థానం ఏ విధంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయు విషయమై సోమవారం మధ్యాహ్నం సింహగిరి కొండపై కాటేజీ నందు టూరిజం డిపార్ట్మెంట్ కి చెందిన అధికారులతో నిర్వహణాధికారి ది భ్రమరాంబ మరియు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో...

టూరిజం కి చెందిన అధికారులు సూపర్డెంట్ ఇంజనీర్ మల్లీ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ ఆర్కిటెక్ట్ చైతన్య, 90 దివాకర్ టూరిజం అధికారి పూర్ణిమ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

విజయనగరం : యూరియా, ఇతర ఎరువులను అధిక ధరలకు డీలర్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏడీఏ కె.మహరాజన్ హెచ్చరించారు. గజపతినగరంలో ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో తనిఖీలు చేసినట్లు, దుకాణాల వద్ద ధరల పట్టికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా బస్తా రూ.266.60 లకు మించి విక్రయిస్తే రైతులు 8886612624 లేదా 155251 నంబర్లకు ఫోను చేసి తెలియజేస్తే విక్రయందారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతు కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లులు పొందాలని సూచించారు.

# చంపపట్టి బ్రిడ్జ్ వెంటనే పూర్తి చేయాలి



డుంబ్రిగూడ : మండలం చంపపట్టి బ్రిడ్జి వెంటనే నిర్మించి చంపపట్టి,సీలంగొంది,ఉయ్యాల గూడ,గొందిగుడా తదితర గ్రామా లకు రవాణా సదుపాయం కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లోసురేంద్ర ఆధ్వర్యంలో చంపపట్టి బ్రిడ్జి వద్ద నిరసన తెలిపారు.

బ్రిడ్జి గత హుదూద్ తుఫాన్ లో కొట్టుకుపోయి ఆరేళ్ళు గడిచిన బ్రిడ్జి నిర్మాణం చేయనందున ఈ వర్షకాలంలో రాకపోకలు బంద్ అయ్యి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అరచేతిలో ప్రాణము పెట్టుకుని ఆయా గ్రామస్తులు నిత్యం గడ్డదాటుతున్నారు. నిత్యా వసర వస్తువులు, అత్యవసర ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న గిరిజనులు ఈ భారీ వర్షాలకు తీవ్రమైన ఇబ్బందులు పడు తున్నారు. తక్షణమే చంపపట్టి బ్రిడ్జి నిర్మించి ఆయా గ్రామ గిరిజ నులకు రవాణా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేయ డమైనది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఎస్.బి.పోతురాజు, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.సూర్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



దొండపర్తి 27వ వార్డ్ అభ్యర్థి నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో చాలా ఘనంగా వినాయక చవితి (రాట) మహోత్సవం కార్యక్రమం విజయవంతంగా జరిపించినదుకు నా హృదయ కృతజ్ఞతలు తెలుపుకుంటూ... అలాగే మా గ్రూప్ సభ్యులు. శ్రేయోభిలాషులకు. మరియు భక్తులకు. మహిళలకు ఆ విఘ్నేశ్వరడు ఆశీర్వాదం మీ అందరికి కలగాలని కోరుకుంటూ ...మీ నీలాపు సర్వేశ్వరరెడ్డి

# దేవరాపల్లి కాజ్ వేకు పొంచిఉన్న ముప్పు

## - వరస ప్రమాదాలతో స్థానికుల్లో ఆందోళన






దేవరాపల్లి : మండల కేంద్రంలోని శారదానది కాజేవే పై వరస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మొన్న లారీ, నిన్న ట్రాక్టర్ కాజేవే గోతుల్లో దిగబడి రోజులు తరబడి నిలిచిపోతున్నాయి. దీనితో దేవరాపల్లి, అనంతగిరి మండలాలోని సుమారు 200 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు ప్రాణాలు పోతేనే గాని, అధికారులు పట్టించుకోరా అంటూ ఆయా ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు శాశ్వత వంతెన పనులు పూర్తి చేయక, అటు తాత్కాలిక కాజ్ వే మరమత్తులు చేపట్టకా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడు తున్నారని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

రానున్న రోజుల్లో వర్షాలు భారీగా కురిస్తే తాత్కాలిక వంతెన కొట్టుకు పోతుంది. చేతులు ఆకులు పట్టుకొనే బదులు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లాల్లో వరద ఉధృతి కారణంగా ముంపు ప్రాంతాల్లో అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సీఎం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





రావులపాలెం : జిల్లాల్లో వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా ముంపు ప్రాంతాల్లో జిల్లా అధి కారులు తీసుకోవ లసిన జాగ్రత్తల పై సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి రావుల పాలెం తాహసిల్దార్ కార్యా లయం నుండి పాల్గొని ముఖ్యమంత్రితో మాట్లాడారు. జిల్లాలో వరద కారణంగా అధికారి యంత్రాంగం అంతా అప్రమత్తంగా వున్నదని...అదే విధంగా ప్రస్తుత గోదావరి నదికి చేరుతున్న వరద నీటి పరిస్థితి మరియు ముంపు ప్రాంతాల్లో పునరా వాస కేంద్రాలు ఏర్పాటు, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం వంటి అన్ని సహాయక చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పుట్టినరోజు (ఆగస్ట్18)




నిర్మలా సీతారామన్ కేంద్ర మంత్రి మండలిలో రక్షణ, ఆర్థిక శాఖలను నిర్వహించిన తొలి మహిళ. 1980 నుంచి 1982 వరకు ప్రధాని హోదాలో ఇందిరాగాంధీ రక్షణ శాఖ నిర్వహించారు. సాధారణ సేల్స్ మేనేజర్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి తాజాగా అత్యంత కీలకమైన దేశ రక్షణ మంత్రిస్థాయికి చేరిన ఏకైక వ్యక్తి నిర్మలా సీతారామన్. అందునా.. పూర్తిస్థాయిలో దేశ రక్షణ మంత్రిత్వశాఖను చేపట్టిన తొలి మహిళ నిర్మలనే కావడం విశేషం.

నిర్మలా సీతారామన్ 1959 ఆగస్టు 18న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జన్మించారు.

1980లో సీతాలక్ష్మి రామస్వామి కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ (ఇంటర్నేషనల్ స్టడీస్) పట్టా పొందారు.

తొలినాళ్లలో 'ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్' ఆడిటింగ్ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పనిచేశారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బీబీసీలోనూ పనిచేశారు. 2003-05 మధ్యకాలంలో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు. అత్తమామలు కాంగ్రెస్‌కు చెందినవారైనప్పటికీ బీజేపీ వైపు ఆకర్షితురాలు కావడానికి ఇది దోహదపడింది. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా ఉండగా, 33% మహిళా రిజర్వేషన్ విధానానికి బీజేపీ శ్రీకారం చుట్టడం ఆమె రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. జాతీయ కార్యవర్గంలో చేరాల్సిందిగా ఆమెను పార్టీ ఆహ్వానించింది. 2010లో పార్టీ అధికార ప్రతినిధి బాధ్యతలు స్వీకరించారు. 2014 నాటికి రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని ఆరుగురు బీజేపీ అధికార ప్రతినిధుల బృందంలో ఒకరిగా ఉన్నారు.

ఈమె వివాహము ఆంధ్ర రాష్ట్రానికి చెందిన రాజకీయ, టీవీ వ్యాఖ్యాత డాక్టర్ పరకాల ప్రభాకర్ తో జరిగింది. వీరికి ఒక కుమార్తె. ప్రభాకర్ కూడా జేఎన్‌యూలోనే చదివారు.



గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ప్రెసిడెంట్‌గా పీజే గణేష్, వైస్ ప్రెసిడెంట్‌గా పి.వి.కిరణ్ కుమార్, సెక్రటరీ గా వెంకట్ లను నియామకం చేసినట్లు వైస్సార్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ గౌతమ్ రెడ్డి, ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజన్ రెడ్డి తెలియజేశారు. గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఉన్నతి కి, పేదలకు సంక్షేమ పథకాల సాధనకు, వారధిలా కృషి చేయాలని తెలిపారు.

# 6వ రోజుకు జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ఆగస్టు 10 న ప్రారంభించిన ఆందోళన 6 వ రోజు కొనసాగించారు. అనంతరం సూపరింటెండెంట్ డా. ఎం. రాఘవేంద్రరావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వివిఎన్ కుమార్, సత్యవతి లు మాట్లాడుతూ గత 18 సం॥లు గా జీజీహెచ్‌లో పారిశుద్ధ్య సేవలు నిర్వహిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నామన్నామని పలు డిమాండ్‌లు తెలిపారు.అనంతరం సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు నేతృత్వంలో సూపరింటెండెంట్ డా.రాఘవేంద్రరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనిపై సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించారు.జీతాలు పెంపుదలపై జూన్ నెలలో కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని అప్పుడే డి.ఎం.ఇ.కి పంపించామన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా ప్రాధాన్యత కలిగినవని, ఉన్నతాధికారులకు తెలియ చేసామని, జీజీహెచ్ ద్వారా చేయాల్సినవి వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు.రక్షణ పరికరాలు గురించి కోరగా ఏర్పాటు చేస్తామన్నారు. జూలై నెల జీతం నేటికీ అందలేదని చెప్పగా కాంట్రాక్టర్‌తో మాట్లాడతానన్నారు. ఈ నెల 24 లోపు కార్మికుల సమస్యలు పరిష్కారించాలని లేని పక్షంలో ఆందోళన



తీవ్రతరం చేస్తామని కార్మికులు వినతి పత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, రమేష్, లక్ష్మీ ప్రియ, కృష్ణ వేణి, శాంతకుమారి, కామేశ్వరి, సత్యవతి, భీష్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైను తరగతులకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరం

### - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్

విజయనగరం : రాష్ట్ర పోలీసుశాఖ, సిఐడి విభాగం మరియు సైబరు పీస్ ఫౌండేషను సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఈ రక్షా బంధన్ 4 ఎస్" కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రముఖ సైబరు నిపుణుల సహకారంతో 'బోధన సమయంలో ఆన్‌లైను రక్షణ' అన్న అంశంపై వెబినార్‌ను నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు, మహిళలు,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఆన్‌లైను తరగతులు నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా సైబరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైనులో చెబుతున్న తరగతులను విద్యార్థులు వింటున్నారా, లేదా వేరెవరితోనో చాటింగు చేస్తూ, సమయాన్ని వృధా చేస్తున్నారా అన్న విషయాలను పరిశీలించేందుకు విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రత్యక్షపర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సైబరు అవగాహన లేనట్లయితే విద్యార్థులు ప్రక్క దారి పట్టి, క్రమశిక్షణ తప్పే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకుగాను పాఠశాల యాజమాన్యాలు ఆన్‌లైను తరగతులు నిర్వహించేటప్పుడు విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించే విధంగా ప్రతిజ్ఞ చేయించడం, క్రమశిక్షణతో వ్యవహరించనట్లయితే విద్యార్థుల భవిష్యత్తు ఏవిధంగా నాశనమయ్యేది, చెడు వ్యసనాలకు ఏవిధంగా ఆకర్షితులయ్యేది, వాటి వలన జరిగే పర్యవసానాలను వివరించి, వారిని సన్మార్గంలో పెట్టాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను, వివరాలను నమోదు చేయడం వలన జరిగే అనర్థాలను వివరించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, వారి తల్లి దండ్రులపైనే ఉందన్నారు. సైబరు నేరాలకు పాల్పడితే చట్టపరంగా తీసుకొనే చర్యలను వివరించడం వలన వారు వక్రమార్గం పట్టకుండా చూడవచ్చునన్నారు. విద్యార్థులకు ఆన్‌లైను తరగతులను నిర్వహించేందుకు ఉపయోగించే జూమ్, గూగుల్‌మీట్ సెట్టింగ్సులో కొన్ని మార్పులు చేసుకోవడం వలన సురక్షితంగా వాటిని వినియోగించే వెసులుబాటు ఉంటుందన్నారు. ఆన్‌లైను తరగతులు నిర్వహించే ఉపాధ్యాయులపై కామెంట్స్ చేయడం, అనధికారంగా లాగిన్ అయి, తరగతులు జరగకుండా ఇబ్బందులకు గురి చేయడం వంటివి నిరోధించవచ్చునని విజయనగరం జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలకు సైబరు అవగాహన కల్పించేందుకు సైబరు నిపుణులు సాయి సతీష్, డా. బిస్వజిత్ సాహా, సైబరు పీస్ ఫౌండేషను సభ్యులు ఐఎల్ నరసింహారావు, సిఐడి అదనపు డిజి పివి సునీల్ కుమార్‌లు పాల్గని ప్రజలకు, మహిళలు, విద్యార్థులు, బాలలకు సైబరు నేరాల నియంత్రనకు అవగాహన కల్పించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. ఈ "రక్షాబంధన్ 4ఎస్" కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 18న ఉదయం 11 గం॥ల నుండి 'ఆన్‌లైను సేఫ్టీ అన్న అంశం మీద క్విజ్' ఉంటుందని, ఆసక్తి కలిగినవారు ఏపీ పోలీసు యూ ట్యూబ్ లైవ్ వీడియోను వీక్షించవచ్చునని విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు.

# అంగన్వాడీ స్థలానికి ఎసరు....?

### - హనుమాన్ సంజీవ్ కాలనీలో ఆలయం పేరుతో అక్రమ నిర్మాణం

### -పచ్చ చొక్కాల నిర్వాహకం

### - స్థానికులు ఫిర్యాదు చేసిన అటుగా చూడని అధికార యంత్రాంగం

### - సమస్యను పరిష్కరించాలంటూ అంగన్వాడీ సిబ్బంది మొర



ములగాడ : ఆలయంపేరుతో అక్రమ నిర్మాణం చేపట్టి తెలుగు తమ్ముళ్ళు తమ వంకర బుద్ధి చాటారు. అంగన్వాడీకి చెందిన విలువైన స్థలానికి ఎసరు పెట్టి, అంగన్వాడీకి వెళ్ళేందుకు దారి లేకుండా అడ్డుగా నిర్మాణం చేపట్టి సమస్యను సృష్టించారు. స్థానికపెద్దలు, అంగన్వాడీ సిబ్బంది ఫిర్యాదులు చేసిన జీవీయంసీ టౌన్ ప్లానింగ్ విభాగం బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గాని, సచివాలయ సిబ్బదిగాని అటుగా చూడకపోవడంతో, కరోన ముసుగులో రెచ్చిపోయిన తెలుగు తమ్ముల్లు చకచకా షెడ్ నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో తల్లిదండ్రులు, పిల్లలు, సిబ్బంది అంగన్వాడీకేంద్రానికి వెళ్ళేందుకు దారి లేక లబోదిబోమంటూ సమస్య పరిస్కారం కోసం ఎదురుచూస్తున్నారు. ములగాడ మండలం జోన్-4 జీవీయంసీ59 (పాత 48వ) వార్డు హనుమాన్ సంజీవ్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి ముందుభాగంలో కొంత అంగన్వాడీ కేంద్రానికి చెందిన ప్రభుత్వ స్థలం ఉంది. ఇది అంగన్వాడీ పిల్లలు, తల్లి దండ్రులు సిబ్బంది వెళ్లేందుకు మార్గంగా ఉపయోగించుకుంటున్నారు. అయితే ఈ స్థలంపై కన్ను పడిన స్థానిక తెలుగు తమ్ములు కొందరు ఆలయం నిర్మించి, హుండీ ఆదాయానికి కన్నం పెట్టాలని పథకం వేసారు. పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబుకు అనుచరులమంటూ ఆలయం నిర్మించేందుకు అంగన్వాడీ స్థలాన్ని కబ్జాకి పాల్పడ్డారు. ఆలయం పేరుతో రాత్రికి రాత్రే షెడ్ నిర్మాణం చేపట్టారు. దీంతో అంగన్వాడీ సిబ్బందికి ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. అంగన్వాడీ ప్రధాన ద్వారానికి ముందు భాగం ద్వారా తల్లిదండ్రులు, పిల్లలు, సిబ్బంది వెళ్ళేందుకు దారి లేకపోవడంతో ఆక్రమణదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పబ్లిక్‌గా ఇంత దారుణానికి ఒడిగట్టడం అన్యాయమని ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. చుట్టు ప్రక్కల ఎన్నో గుడులు ఉండగా, మళ్ళీ గుడి కట్టవలసిన అవసరమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అందులో మహిళలు బహిష్టసమయంలో వస్తుంటారని అలాంటప్పుడు గుడికి మైలు జరుగుతుందని, దీని వలన గుడి అపవిత్రత జరుగుతుందని వాపోయారు. చుట్టు ప్రక్కల కరోన కేసులు అధికంగా నమోదు అవుతున్నా, రెడ్ జోన్‌జోన్‌గా జీవీయంసీ గుర్తించిన, పనులు మాత్రం చకచక చేసి షెడ్ నిర్మాణం చేపట్టడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం మవుతున్నాయి. దీంట్లో జీవీయంసీ, సచివాలయం సిబ్బంది హస్తం ఉందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నాయకులు కూడా స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చింత చచ్చిన పులుపు సవ్వనట్టు రాష్ట్ర ప్రజలు పచ్చపార్టీకి అధికారాన్ని దూరం చేసిన తెలుగు తమ్ముళ్ళ ఆగడాలకు అద్దులేకుండా పోతుందని, పిల్లలకు, తల్లులకు పౌష్టికారాహారాన్ని అందించి మంచి నడవడికలను నేర్పించి దేశ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఏర్పడిన అంగన్వాడీ కేంద్రాల మనుగడ ప్రశ్నార్థకంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, సచివాలయం సిబ్బంది చొరవ చూపాలని, తక్షణమే నిర్మాణాన్ని తొలగించాలని అంగన్వాడీ కేంద్రానికి అంతరాయం లేకుండా చూడాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, సమస్యను పరిష్కరించాలని ప్రజాసంఘాలు, స్థానికులు, అంగన్వాడీ సిబ్బంది కోరుతున్నారు.

## అమెరికాలో 1.7లక్షలకు చేరిన మరణాలు

### డిసెంబర్ నాటికి 3 లక్షలు దాటనున్నట్లు తెలిపిన మరో సర్వే

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాను కరోనా కుదిపేస్తోంది. కొవిడ్ కేసులతో పాటు మరణాలు సైతం అధికంగానే సంభవిస్తున్నాయి. మహమ్మారితో ఇప్పటివరకు 1.7 లక్షల మంది మరణించినట్లు రాయిటర్స్ ట్యాలీ వెల్లడించింది. వైరస్‌ను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఆరోగ్యాధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు పేర్కొంది. ఒక్కరోజే 483 మంది మృతిచెందారు.

కొవిడ్ కేసుల నమోదులో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ఇప్పటివరకు 54 లక్షల మంది వైరస్ బారిన పడ్డారు. అయితే అక్కడ మరణాలు శాతం ఎక్కువగా ఉండటంతో వైద్యాధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

. ప్రజలు ప్రభుత్వ నియమ నిబంధలు పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. రానున్న రోజుల్లో మహమ్మారి మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## పోలీసుల చెరనుంచి తప్పించుకున్న గంజాయి స్మగ్లింగ్ నిందితుడు

### - ఆదివారం జరిగిన సంఘటన.... గోప్యంగా ఉంచిన పోలీసులు...

### - న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఘటన..






గాజువాక: గంజాయి స్మగ్లింగ్‌లో పట్టుబడ్డ నిందుతుడు పోలీసులు కళ్ళుగప్పి పరారయ్యాడు. పెదగంట్యాడ న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగిన ఈ సంఘటన పోలీసులు గోప్యంగాఉంచిన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబందించిన వివరాలు....... విశాఖ జిల్లా చీడికాడ మండలం బైలపూడికి చెందిన నాగేశ్వరరావు(28) 483కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తూ గాజువాక పెదగంట్యాడ న్యూపోర్టు పోలీసులుకు పట్టుబడ్డాడు. గతరెండురోజుల క్రితం గంజాయి తరలిస్తు పట్టుబడ్డ 5గురు నిందుతులలో ఎ3గాఉన్న నాగేశ్వరరావుపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించవలసిఉండగా, కరోనా నేపథ్యంలో నిందుతులకు కరోనా టెస్టు చేయించి జైలుకు అప్పగించాలనే నిబంధనమేరకు నాగేశ్వరరావును స్టేషన్‌లో ఉంచారు. అయితే ఆదివారం తెల్లవారుజామున కాలకృత్యాలు తీసుకునేందుకు వెళతానని చెప్పడంతో సిబ్బంది బాత్రురూం వద్దకు తీసుకెళ్ళారు. అయితే మరుగుదొడ్డు తలుపు తెరుచుకోకపోవడంతో డోర్ తీసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు కల్లుగప్పి నిందుతుడు నాగేశ్వరరావు పరారైయ్యాడు. నిందుతుని పట్టుకునేందుకు సిబ్బంది ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. అయితే గతంలో కూడా నిందుతునిపై పలు కేసులు ఉన్నట్లు తెలిసింది. నిందుతుని పట్టుకోవడంతో కోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో కొత్తసిపిగా మనీష్‌కుమార్ సిన్హా బాధ్యలు స్వీరించినరోజే ఇటువంటి ఘటనలు జరగడం పోలీసు వర్గా



**అందుబాటులోని కిరాని స్టేషన్‌హౌస్ ఆఫీసర్.......దీనిపై వివరణకోసం** సి.ఐ.పైడిపునాయుడుని చరవాణి ద్వారా ప్రయత్నించగా సెల్ కాన్ఫరెన్స్‌లో బిజీగా ఉన్నాము,వివరాలు తరువాత వెళ్ళడిస్తామని తెలిపారు.

# ఎస్పీబీ తాజా ఆరోగ్య పరిస్థితి

చెన్నై: ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితి సోమవారం కూడా నిలకడగా ఉందని ఆయన తనయుడు ఎస్పీ చరణ్ తెలిపారు. కరోనాతో పోరాడుతూ ఎస్పీబీ చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఎస్పీ చరణ్ అభిమానులతో పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. "నాన్నగారి ఆరోగ్యం నిన్న ఏవిధంగానైతే నిలకడగా ఉందో సోమవారం కూడా అలాగే ఉంది. అయితే, ఎలాంటి ఇతర ఇబ్బందులు లేవని వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్యాన్ని వైద్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

నాన్నగారు త్వరగా కోలుకోవాలని మీరు చేసే ప్రార్థనలు, చూపిస్తున్న ప్రేమతో ఆయన తిరిగి సాధారణ స్థితికి వస్తారు. దేవుడు, మీరు (అభిమానులు) నిజంగా గొప్పవారు" అంటూ వీడియో సందేశం విడుదల చేశారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం త్వరగా కోలుకోవాలని అగ్ర నటులు రజనీకాంత్, మోహన్‌బాబు, కమల్‌హాసన్ తదితరులు ఆకాంక్షించారు. తాజాగా నటుడు సాయికుమార్ మాట్లాడుతూ.."అన్నయ్య.. పాటే మీ ఊపిరి..

. మీ గానమే మా ప్రాణం.. మీ పలుకే ఓ పన్నీటి చినుకు.. ఆ పరిమళ ఆస్వాదనమే మా అందరి శ్వాస.. ఆశ.. ఆరోగ్య భాగ్యవంతులై అతి త్వరగా మీరు కోలుకుని రావాలి. వైద్య నిపుణుల అంకురిత దీక్ష.. విశ్వ వ్యాప్తంగా సంగీత అభిమానుల ఆకాంక్ష.. ఆత్మీయుల నిరంతర ప్రార్థనల నిరీక్షల ఫలితంగా సంపూర్ణ ఆరోగ్యంతో విచ్చేయాల్సిందిగా అందరి తరపున ఈ ఆప్త సోదర శుభాహ్వానం. మన ఈ గాంధర్వ జగత్తుకు ఆ భగవంతుడు ఇచ్చే కానుక.. మాతో మళ్లీ మీ చేరిక.. ఆయురారోగ్యమస్తు బాలు.. అన్నదే ప్రతి గుండె చేసే చేవ్రాలు.. శుభమస్తు" అని ప్రత్యేక వీడియో సందేశాన్ని పంచుకున్నారు.

# విశాఖ సీపీగా మనీష్‌కుమార్ సిన్హా బాధ్యతలు





విశాఖపట్నం: విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ గా మనీష్ కుమార్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పోలీస్ కమిషనరేట్ వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇప్పటి వరకు సీపీగా పని చేసిన రాజీవ్ కుమార్ మీనా నుంచి మనీష్ కుమార్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. 2000 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన మనీష్ కుమార్ ఇప్పటి వరకు ఇంటిలిజెన్స్ ఛీఫ్ గా పనిచేశారు. డీసీపీలు ఐశ్వర్య రస్తోగి, సురేష్ బాబు, ఇతర పోలీస్ అధికారులు కొత్త సీపీని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

**మెరుగైన సేవలు అందిస్తాం: మనీష్ కుమార్ సిన్హా**

బాధ్యతలు చేపట్టిన అనంతరం సీపీ మాట్లాడుతూ విశాఖపట్నం చాలా ప్రశాంత నగరం అని, అదే ప్రశాంతత కొనసాగించే విధంగా ముందుకెళ్తామన్నారు. నగరంలో పోలీస్ మ్యాన్ పవర్, మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. గతంలో ఎలాంటి సేవలు అందించారో అలాంటి మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. అక్రమార్కులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని సీపీ పేర్కొన్నారు.

**ప్రజల సహకారం మరువలేనిది: ఆర్కే మీనా**

మాజీ సీపీ ఆర్కే మీనా మాట్లాడుతూ ఏడాది పాటు విశాఖ లాంటి ప్రశాంతనగరంలో పనిచేయడం ఆనందంగా ఉందని తెలిపారు. విశాఖ ప్రజలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఎల్జీ పాలిమర్స్ ఘటన బాధాకరమన్నారు.

## శబరిమలలో పూజలు, భక్తులకు నో ఎంట్రీ

తిరువనంతపురం: నెలవారీ పూజా కార్యక్రమాల్లో భాగంగా శబరిమల ఆలయాన్ని సోమవారం తెరిచారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. అయ్యప్ప భక్తులకు నిరాశే ఎదురయ్యింది. కరోనా విజృంభిస్తోన్న నేపథ్యంలో కోవిడ్ నిబంధనలు కొనసాగుతాయని, భక్తులు అనుమతి లేదని దేవాలయ అధికారులు తెలిపారు. నెలవారీ పూజ కార్యక్రమాలు ఆగస్టు 21 సాయంత్రం పూర్తైన తర్వాత ఆలయాన్ని మూసి వేస్తామని తెలిపారు. మలయాళ నూతన సంవత్సరం సందర్భంగా సబరిమల మినహా దక్షిణ కేరళలోని సుమారు వెయ్యి దేవస్థానాలను ఆగస్టు 27 వరకు తెరిచి ఉంచాలని ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు నిర్ణయించింది. శబరిమల ఆలయాన్ని తెరిస్తే పొరుగు రాష్ట్రాల వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. దీంతో కరోనా వైరస్‌ను నియంత్రించడం సాధ్యం కాదని బోర్డు అభిప్రాయపడింది. ఆగస్టు29 నుంచి సెప్టెంబర్2 వరకు ఓనం పూజల కోసం ఆలయం మళ్లీ తెరుచుకుంటుందని టీడీబీ తెలిపింది.

ఇటీవల సబరిమల వార్షిక పండుగ తీర్థయాత్ర నవంబర్ 16 నుంచి ప్రారంభమవుతుందని బోర్డు అధ్యక్షుడు ఎన్ వాసు పేర్కొన్న విషయం తెలిసిందే.

## దేశంలో ఎక్కడా లేని విధంగా..



అమరావతి : దేశంలో ఎక్కడా లేని విధంగా పేద పిల్లలకు పోషక ఆహారాన్ని అందిస్తున్నామని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా రెట్టింపు పోషక ఆహారం అందిస్తున్నామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాల పేద పిల్లల కోసం అదనంగా 500 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. 1800 కోట్ల రూపాయలతో పోషక ఆహారాన్ని అందించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారన్నారు. అంగన్వాడీ కేంద్రాలను 1400 కోట్ల రూపాయలతో నాడు నేడు ద్వారా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకి పి1, పి2 విద్యా విధానాన్ని తెస్తున్నామన్నారు. పిల్లలకి ఎల్‌కేజీ, యూ కేజీ విద్యను అందిస్తామని, ఇది అంగన్వాడీ చరిత్రలోనే విప్లవాత్మకమైన మార్పుగా దేశంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# డిజిటల్ పేమెంట్స్‌ను ప్రారంభించిన సీఎం జగన్



తాడేపల్లి: గ్రామ,వార్డు సచివాలయాల్లో డిజిటల్ పేమెంట్స్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ), కెనరా బ్యాంక్‌ల సహకారంతో సచివాలయాల్లో యూపీఐ చెల్లింపుల సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించనుంది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో డిజిటల్ లావాదేవీలు ప్రారంభం అయ్యాయి. గ్రామ వార్డు, సచివాలయాల్లో ప్రస్తుతం 543 రకాల సేవలను ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారులు ఇక నుంచి ఈ సేవలను అవసరమైతే డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లింపులు జరపవచ్చు. సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ "ప్రతి గడపకు ప్రభుత్వ సేవలను అందించాలన్నదే లక్ష్యం. దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాలను తీసుకు వచ్చాం. వీటిలో 545 కిపైగా సేవలందిస్తున్నాం. దీంతో పాటు ప్రతి యాభై కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను పెట్టాం. ఈ యాభై కుటుంబాల బాధ్యతను వాలంటీర్ తీసుకుంటారు. ప్రతి 2 వేల జనాభాకు గ్రామ, వార్డు సచివాలయాన్ని ఏర్పాటు చేశాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేశాం. డిజిటల్ పేమెంట్ వ్యవస్థను తీసుకువచ్చామని' తెలిపారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకును సీఎం వైఎస్ జగన్ అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్ హజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎల్.వి.ప్రభాకర్, ఎన్‌పీసీఐ ఎండీ, సీఈఓ దిలిప్ అస్బే పాల్గొన్నారు.

# విమ్స్ ఆసుపత్రిలో సేవలు విస్తరణ

## జిల్లా కలెక్టరు వి. వినయ్‌చంద్





విశాఖపట్నం : విమ్స్ ఆసుపత్రిలో సేవలు మరింత విస్తరించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన విమ్స్ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలు, వసతులను పరిశీలించారు. ఆసుపత్రి డైరెక్టర్, ఇతర వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి పనితీరుపై సమీక్షించారు. వార్డులను సీసీ టీవీ ఫుటేజ్ ల ద్వారా పరిశీలించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వసతులు ఆసుపత్రులలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందజేస్తున్న సేవలు, వసతులను మరింత మెరుగుపరచుకోవాలన్నారు. ఆసుపత్రిలో గల వసతులను, సేవలను పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని, అవసరమైన పరికరాలను, వెంటిలేటర్లను, ఆక్సిజన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంటు ఆరోగ్య పరిస్థితిని తక్షణం పరీక్షించి, చికిత్సను నిర్ధారించాలన్నారు.

ఈ సమావేశంలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి సుధాకర్, విమ్స్ డైరెక్టరు సత్యవరప్రసాద్, నోడల్ అధికారి ప్రత్యేక ఉప కలక్టరు సూర్యకళ, ఓ ఎస్ డి డా. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బొత్సకు పలువురు మంత్రుల పరామర్శ





విజయనగరం : రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణను పలువురు రాష్ట్ర మంత్రులు సోమవారం పరామర్శించారు. మంత్రి బొత్స తల్లి ఈశ్వరమ్మ ఆదివారం మృతి చెందిన నేపథ్యంలో నగరంలోని మంత్రి నివాసానికి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, సమాచార పౌరసంబంధాలు, రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), పశుసంవర్ధక, పాడిపారిశ్రామిఖాభివృద్ధి మరియు మత్స్య శాఖ మాత్యులు డాక్టర్ సీదిరి. అప్పలరాజు .

కార్యక్రమంలో విజయనగరం ఎంపీ బెల్లన.చంద్రశేఖర్, రాజాం,పాలకొండ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, విశ్వాసరాయ కళావతి, శ్రీకాకుళం డీసీసీబీ డైరెక్టర్ పాలవలస విక్రాంత్, చిన్న శ్రీను గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ, తదితరులు మంత్రి బొత్స తల్లి ఈశ్వరమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సంతాపం తెలిపారు. అనంతరం బొత్స నివాసంలో మంత్రిని కలిసి సంతాపం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి కూడా వారి వెంట వున్నారు. మంత్రులు ఎమ్మెల్యే కోలగట్ల నివాసాన్ని కూడా సందర్శించారు.







విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి నివాసానికి చేరుకున్న
ఉపముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్, మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని, తదితరులు

# సియంఆర్ సెంట్రల్ లో థర్మల్ స్కానర్ తో కూడిన ఆటోమేటిక్ శానిటైజర్





విశాఖపట్నం : ఆటోమేటిక్ శానిటైజర్ డిస్పెన్సర్ ఏర్పాటు విశాఖపట్నంలో మొట్టమొదటిసారిగా సి.ఎం.ఆర్. సెంట్రల్ నందు థర్మల్ స్కానర్ తో కూడిన ఆటోమేటిక్ శానిటైజర్ డిస్పెన్సరు సి.ఎం.ఆర్. అధినేత శ్రీ మావూరి వెంకటరమణ గారు ప్రారంభించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న కరోనా బారినుండి రక్షణ పొందుటకై శానిటైజేషన్కు మరియు థర్మల్ స్కానర్ చెకపు వ్యక్తి లేకుండా పనిచేసే ఆధునిక పద్ధతిలో ఆటోమేటిక్ శానిటైజేషన్ మెషిన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

దీనివలన ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. మున్ముందు మన అన్ని సి.ఎం.ఆర్. మాల్స్ లో ఇదేరకమైన ఆటోమేటిక్ శానిటైజేషన్ & థర్మల్ స్కానర్ మెషిన్లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.

# జివియంసి కమిషనర్ ఇ-స్పందన నిర్వహణ



విశాఖపట్నం :- పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్దనుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి.. కమిషనర్ డా. జి. సృజన స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. ఈ ఇ-స్పందన స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 98 ఫిర్యాదులు రాగా, అందులో 32 ప్రజారోగ్య విభాగానికి సంబందించినవి, 16 పబ్లిక్ వర్క్స్ విభాగానికి సంబందించినవి, 20 పట్టణ ప్రణాళికా విభాగానికి సంబందించినవి, 04 నీటి సరఫరా విభాగానికి సంబందించినవి, 08 వీధి లైట్ల విభాగానికి సంబందించినవి, 09 రెవెన్యూ విభాగానికి సంబందించినవి, 03 యు.సి.డి విభాగానికి సంబందించినవి, 05 యు.జి.డి. మరియు యు.జి.డి. ప్రాజెక్ట్ విభాగానికి మరియు 01 ఐ. టి. విభాగానికి సంబందించినవి స్వీకరించుట జరిగినదని కమిషనరు తెలిపారు.

అనంతరం, కమిషనర్ ఇ-స్పందన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజావినతులు ఇ-స్పందన కార్యక్రమం ద్వారానే కాకుండా, మీ సమీపంలోనున్న వార్డు సచివాలయాల్లో, ప్రధాన కార్యాలయంలో, విజ్ఞప్తులు, వినతులు, అర్జీల ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలరని, ఈ అవకాశాన్ని ప్రజలు గమనించి వినియోగించుకోవాలని కమిషర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ కోవిడ్ -19 వైరస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నగరంలోగల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలోను, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలోను, పట్టణ ఆరోగ్య కేంద్రాలలోను జరుగుతున్నాయని, ప్రజలు ఈ కరోనా వ్యాధి నిర్ధారణ కొరకు నేరుగా ఆయా ఆరోగ్య కేంద్రాలలో పరీక్షించుకోవచ్చునని కమిషర్ ప్రజలకు సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మన పర్యావరణాన్ని కాపాడుకొనుటకొరకు ప్రతిఒక్కరు పర్యావరణానికి అనుకూలంగా ఉన్న మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలనే ఉపయోగించాలన్నారు. రంగు, రసాయనాలు పూసిన ధర్మాకోల్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉపయోగించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఇ-స్పందన కార్యక్రమంలో సమస్యలపై 98 మంది స్పందించి, వివరణలు తెలిపి, విన్నపములు

సమర్పించారు. వీటిపై తగు చర్యలు తీసుకొనే నిమిత్తం సంబంధిత ప్రధాన విభాగపు అధికారులు / జోనల్

స్థాయి అధికారులకు పంపడానికి కమిషనర్ చర్యలు తీసుకున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com